నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

● తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో ఈ నెల 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారా యణ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తలరాతను మార్చే విలువైన ఆయుధం ఓటు అని అన్నారు. ప్రస్తుతం యువతతో పాటు ఎందరో విద్యావంతులు బాధ్యతయుతంగా వారి ఓటు హక్కును వినియోగించుకుని చక్కటి భవిష్యత్తుతో పాటు దేశం, సమా జం, కుటుంబ భద్రత కోసం ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త జ్ఞాన భారతి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావు, దక్షిణ మండలం శాంతి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లయన్ జె.రామరాజు, శారద స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ సి.లక్ష్మణ చారి పాల్గొన్నారు.

పద్మారావు గౌడ్ గెలుపు ఖాయం

● ముషీరాబాద్ మీడియా ఇన్‌చార్జీ ముచ్చకుర్తి ప్రభాకర్



నవతెలంగాణ-ముషీరాబాద్

పార్లమెంటు ఎన్నికల్లో లస్కర్ నుండి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ గెలుపు ఖాయమని ముషీరాబాద్ నియోజకవర్గం మీడియా ఇన్‌చార్జీ ముచ్చకుర్తి ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి వల్లనే నగరంలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలిచామన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్న వాస్తవాన్ని ప్రజలు గుర్తించారని తెలిపారు. ఉద్యమకారుడిగా తెలంగాణ ప్రజలకు మద్దతుగా పార్లమెంటులో పోరాడేందుకు పద్మారావు గౌడ్ అవసరం ఎంతో ఉందని అందుకోసం ఆయనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

జలమే మానవాళికి జీవనాధారం..

● గౌలిగూడ సెక్షన్ జలమండలి మేనేజర్ బి. సందీప్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జలమే మానవాళికి జీవనాధారమని త్రాగు నీటిని పొదుపుగా వాడుకోవాలని గౌలిగూడ సెక్షన్ జలమండలి మేనేజర్ బి. సందీప్ కుమార్ అన్నారు. బుధవారం అఫ్జల్ గంజ్‌లోని జలమండలి కార్యాలయం వద్ద త్రాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు దాహార్తిని తీర్చేందుకు త్రాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. బాటసారులు, ప్రజలు, బస్సు ప్రయాణికులకు ఉచితంగా త్రాగునీరును అందిస్తున్నామన్నారు. ప్రజలు మంచినీటిని వృధా చేయరాదని, నీటిని ఒడిసిపట్టి పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరాపై నీటి ఆదాపై ఎప్పటికప్పుడు జలమండలి అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జలమండలి పరిధిలో ఎక్కడ మంచినీటి లీకేజీ లు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. తమ జలమండలి పరిధిలో 3500 మంచినీటి నల్ల కలెక్షన్లు ఉన్నాయని తెలిపారు. 1500 నల్ల కలెక్షన్లుకు ప్రతీ ఒక్కొక్క నల్ల కనెక్షన్‌కు ఉచితంగా 20 వేల లీటర్లు మంచినీటిని ప్రతి నెల లబ్దిదారులకు అందిస్తున్నామన్నారు. మంచినీటిని ఎవరు వృధా చేయరా దని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మురళి కృష్ణ, లింగేశ్వర్, జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎడ్ల విశాల్ పటేల్



నవతెలంగాణ-ముషీరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎడ్ల విశాల్ పటేల్‌ను నియమించి బుధవారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎడ్ల విశాల్ పటేల్ మాట్లాడుతూ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షునిగా నియమించినందుకు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణ య్య జాతీయ బీసీ విద్యార్థి సంఘం కోఆర్డినేటర్ అరుణ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గువ్వల భరత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు సాయం కళాశాలలో తెలుగు కోర్సులో ప్రవేశాలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల (సాయంత్రం) లో వివిధ తెలుగు కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల కరస్పాండెంట్, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1965 లో ప్రారంభమైన ఈ కళాశాలలో తెలుగు భాషా సాహిత్యాలలో పీడీసీ (ప్రీ డిగ్రీ) కోర్సు, బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్ కోర్సులు ఉన్నాయి. ఈ కోర్సు లు చదివిన వారు తెలుగు పండితులుగా, కళాశాలల, విశ్వవిద్యాలయాల అధ్యా పకులుగా, అధికారులుగా, పాత్రికేయులుగా స్థిరపడ్డారు. పదో తరగతి ఉత్తీర్ణు లైన వారు రెండేండ్ల పీడీసీ కోర్సుకు అర్హులు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు బీఏ లాంగ్వేజెస్‌లో డిగ్రీ ఆన్‌లైన్ సిస్టం (దోస్త్) ద్వారా ప్రవేశం పొందవచ్చు. తెలుగు ద్వితీయ భాషగా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు ఎంఏ లాంగ్వేజెస్‌కు అర్హులు. పూర్తి వివరాల కోసం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సిల్మా నాయక్ (941085114/9032812971) నెంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా పేరెపల్లి రాజేంద్రప్రసాద్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా పేరెపల్లి రాజేంద్రప్రసాద్ గౌడ్ నియమితులైయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమితులైన రాజేంద్రప్రసాద్ గౌడ్ బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రాజేంద్రప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులుగా పని చేశానని ఇటీవల శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సమక్షం లో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. తనకు ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి, లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జగదీశ్వర్‌గౌడ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

మహమ్మద్ వలి ఉల్లా సమీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

● కాంగ్రెస్ పార్టీ బహుదూర్ పుర నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సంజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

హైదరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మహమ్మద్ వలి ఉల్లా సమీర్ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పీసీసీ కార్యదర్శి, బహుదూర్ పుర అసెంబ్లీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ సంజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అందిస్తుందని బుధవారం ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు త్వరలోనే నెరవేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో జనరంజక పాలన కొనసాగుతోందని, మీకు సేవకులుగా పనిచేసేందుకు అహర్నిశలూ కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మహమ్మద్ వల్లి ఉల్లా సమీర్ హస్తంగుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

● జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో పని చేసే సంబంధిత డీ.ఆర్.సీ బృందాలు తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జూబ్లీహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్‌లో డీ.ఆర్.సీ బందాల అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధులు, భాధ్యతలను డిస్ట్రిబ్యూషన్, రిసెప్ష న్ సెంటర్లలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి వివరిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ గత ఎన్నికల అనుభవాలను దష్టిలో పెట్టుకొని డీ.ఆర్.సీ కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టీం అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు అందించాల్సిన పోలింగ్ మెటీరియల్ బ్యాగ్‌ను చెక్ లిస్ట్‌తో సహా ముందుగా సిద్ధం చేసుకోవాలన్నారు. రిసెప్షన్ కౌంటర్ ఇన్‌చార్జి మెటీరియల్, డాక్యుమెంట్స్‌కు సంబంధించిన అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి నాణ్యమైన రుచికరమైన ఫుడ్ అందించాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిస్ట్రి బ్యూషన్ సెంటర్‌లో సెక్టర్ వారీగా ఈవీఎం, పోల్ మెటీరియల్ పంపిణీ చేయాలని, రిసెప్షన్ సెంటర్లలో కౌంటర్ వారీగా పీయస్ వారీగా తీసుకోవాలని తెలిపారు. డీ.ఆర్.సీ సెంటర్ లో కనీస మౌలిక వసతులు అన్ని ఉండే లా చూడాలని, చల్లటి తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిట ర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంబంధిత అధికారుల విధులు, బాధ్యతలు గురించి వివరించారు. పోలింగ్ బూత్ లకు పంపడానికి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బంది ఈవీఎం, పోలింగ్ మెటీరియల్ వాహనాలు ఎస్కార్ట్‌తో బయలు దేరాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సిఈఓ మధుకర్ నాయక్, జిల్లా ఎన్నికల శిక్షణ తరగతుల నోడల్ అధికారి, అడిషనల్ కమిషనర్ (యుబిడి) సునంద, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, హైదరాబాద్ డీ.ఆర్.ఓ వెంకటాచారి పాల్గొన్నారు. శిక్షణ తరగతుల్లో ఏ.ఆర్.ఓలు, సెక్టార్ అధికారులు, ఇంజనీర్లు, ఏ.ఎల్.ఎం.టిలు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ప్రత్యేక తనిఖీలు

● భారీగా నగదు పట్టివేత, విలువైన వస్తువులు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 22 కోట్ల 50 లక్షల 97 వేల 312 రూపాయల నగదుతోపాటు రూ.17,93,97,270ల విలువగల ఇతర వస్తువులు, 26,832.805 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. అక్రమ మద్యం అరికట్టడంలో భాగంగా 297 మందిపై కేసులు నమోదు చేసి 294 మందిని అరెస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.28 లక్షల 43 వేల 735 ల నగదు, రూ.5 లక్షల 55 వేల 605ల విలువ గల ఇతర వస్తువులు, 33.50 లీటర్ల మద్యం పట్టుకుని 2 కేసులు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి 14 ఫిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కారం చేసినట్లు, 6 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బందాల ద్వారా రూ.5,91,28,955ల నగదు, 3,57,78,042 రుపాయల విలువ గల ఇతర వస్తువులు, ఇతర పోలీస్ అథారిటీ, ఐటీ శాఖ ద్వారా 16,29,74,117 రూపాయల నగదు, 13,59,19,228 రూపాయల విలువ గల ఇతర వస్తువులు ఇతర పోలీస్ అథారిటీ ద్వారా పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎస్ఎస్‌టీ బందాలు రూ. 29,94,240 నగదు, 77 లక్షల రూపాయల విలువైన ఇతర వస్తువులు పట్టుకుని సీజ్ చేశారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎన్నికలకు సంబంధించి 632 ఫిర్యాదులు రాగా వాటన్నింటినీ పరిష్కారం చేశారు. 406 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి 46 ఫిర్యాదులపైరాగా వాటన్నింటి పై చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్మారకాన్ని ఏర్పాటు చేయాలి

● స్మారకానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమిని కేటాయించాలి
● తెలంగాణ యోధుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి
● భూదాన యోధుల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వారసుల విజ్ఞప్తి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

భూదాన యోధుల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్మారకాన్ని ఏర్పాటు చేయాలని, స్మారకాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని భూదాన యోధుల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వారసులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భూదాన్ రామచంద్రరెడ్డి మెమోరియల్ ట్రస్ట్, ఆలిండియా సర్వ సేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 'తెలంగాణ పరోపకారులు, వీరులు, వీరవనితల సంస్కరణ, వారసుల సన్మాన సభ తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు తోలుపునూరి కృష్ణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. మగ్దూం మోహియుద్దీన్ కుమారుడు జాఫర్ మోహియుద్దీన్, చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, ఆరుట్ల కమలాదేవి మనుమడు ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి, భీంరెడ్డి నరసింహా రెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి తదితరులను ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ అధ్యక్షులు, శ్రీభూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ సంస్థ ట్రస్టీ వెదిరె అరవింద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెదిరే అరవింద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భూదాన యోధులు, సాయుధ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు అందించడానికి వారి స్మారకాన్ని, విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నగరంలో రెండు ఎకరాల భూమిని కేటా యించాలని కోరారు. వారి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పొందుపర్చాలని, ప్రస్తుత నాయకులు, రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ సాయుధ పోరాట యోధులను, వారి చరిత్రను రాజకీయాల కోసం ఉపయోగిం చుకుంటున్నారే తప్ప వారికి తగిన గుర్తింపు ఇవ్వడంలేదన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జాఫర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను హైదరాబాద్ లో ఒకే చోట ఏర్పాటు చేయాలన్నారు. ఆరుట్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరుట్ల కమలాదేవి పుట్టిన చంటి బిడ్డను సైతం కుటుంబ సభ్యు లకు వదిలిపెట్టారే కానీ పోరాటాన్ని మాత్రం వదిలిపెట్టలేదని గుర్తు చేశారు. ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ప్రశ్నించే లక్షణాన్ని ఇచ్చిందే తెలంగాణ సాయుధ పోరాటం, ఉద్యమా లని, ఈ స్ఫూర్తిని నేటి తరంలోకి తీసుకు పోవాల న్నారు. ప్రొఫెసర్ గంట జలంధర్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. తెలంగాణ పోరాట యోధుల చరిత్రతో పుస్తకాలను ప్రచురించా మని, వాటిని విశ్వవిద్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఆలిండియా సర్వ సేవా సంఘ్ కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి మాట్లాడుతూ పేదలకు భూమి దక్కాలనే మహోన్నత లక్ష్యంతో తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని, అందులో భాగంగా భూదాన, ప్రభుత్వ భూములలో భూ పోరాటం చేస్తున్నామ న్నారు. ఈ సభలో దత్రపు చందులాల్ పటేల్, అనిగంటి దిలీప్ నేత, తొలుపు నూరి నరేష్, చిట్యాల శ్వేత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

● అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు చేపూరి రాజు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తామని తాము మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తా మని, రిజర్వేషన్లను ఎతివేస్తామంటున్న బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఓడించాలని అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చేపూరి రాజు సూచించారు. ఈ లోక్ సభ ఎన్నిక ల్లో తమ పార్టీ జాతీయ అధ్యక్షులు, న్యాయవాది హెచ్. ఫాష్మి ఆదేశాల మేరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని బుధవారం బషీర్ బాగ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తెలి పారు. బీజేపీ మతాన్ని, దేవుళ్ళను అడ్డుపెట్టుకుని ఓట్లను దండుకునేందుకు ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో రాజ్యాంగం ఉండదని, రిజర్వేషన్లు అమలు జరగవని, లౌకిక వాదం కనుమరుగవుతుందని, ప్రజాస్వామిక విలువలకు తావు ఉం డదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు చేపూరి శంకర్, భారతీయ భీం సేనా నాయకులు షేక్ మహబూబ్, తెలంగాణ కార్మిక సంఘం నాయకులు కె.అంజయ్య, నర్సింగరావు, చైతన్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటాం

● కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణలో నేడు ఏర్పాటు చేసిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ హాజరు కావడాన్ని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ కుమార్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. బీజేపీ పార్టీ యాదవులను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటుందన్నారు. గత పదేళ్ళ బీజేపీ పాలనలో తెలంగాణ రాష్ట్రం నుండి యాదవులకు ఎలాంటి సముచిత స్థానం కల్పించలేదన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ యాదవుల కంచుకోట అని, గతంలో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానంలో బండారు దత్తాత్రేయ, అంజన్ కుమార్ యాదవ్ గెలవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో యాదవులకు ఒక సీటు కూడా కేటాయించలేదన్నారు. యాదవులకు కంచు కోటగా ఉన్న సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఈ ఎన్నిక ల్లో కేటాయించకపోవడంతో యాదవులకు అన్యాయం జరిగిందన్నారు. యాదవులకు సముచిత స్థానం కల్పించడం లేదని, రాష్ట్రంలో బీజేపీ యాదవులకు ఒక నామినేటెడ్ పోస్ట్ కూడా కేటాయించలేదని మండిపడ్డారు. యాదవులకు తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీ నేడు ఓటు బ్యాంకు రాజకీయం కోసం మధ్యప్రదేశ్ నుంచి విచ్చేసిన మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

IN THE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE COURT, RANGA REDDY COURTS COMPLEX, AT L.B.NAGAR, HYDERABAD.

E.P. No. 21 OF 2024
IN
O.S. NO. 1287 OF 2013.

Between:
Mr. P.Prasad Rao, Hyderabad.
...Plaintiff/ Decree Holder
And
Mr. K.Venkat Reddy,, Hyderabad.
...Defendant/ Judgment Debtor
To:
Mr. K.Venkat Reddy,
S/o K. Ramachandra Reddy,
Aged 47 years, Occ: Business,
R/o Flat no. 402, Nagarjuna Residency, RTC Officers Colony, Champapet, Hyderabad 500079
...Defendant/ Judgment Debtor

Whereas the above E.P. No. 21 of 2024 in O.S. No. 1287 of 2013 is posted to **12th June 2024 (Wednesday)** for your appearance and reply if any. You are hereby advised to appear on the said date i.e **12th June 2024 (Wednesday)** at 10.30 AM before the said Hon'ble Court, and in the event of failure of your appearance on the said day, the matter will be dealt with and decided in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
.K. SRILATHA,
Advocate,
H.No.12-13-528/52, Flat No. 204, Sri Sai Nivasam, Street No. 14, Nagarjuna Nagar, Colony, Tarnaka, HYDERABAD - 500 040.
Cell 9849733396
Place: Hyderabad:
Date: 08th MAY 2024

IN THE COURTOF THE XXVII ADDL.CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.S.No.149 of 2023

Between:
Polavarapu Ramachander
...Plaintiff
AND
Polavarapu Venkata Subba Rao @Subbaiah and others
...Defendants

To
1.Durgi Kavitha D/o Durgi Venkata Krishna Anjaneyulu.
2.Durgi Radhika D/o Durgi Venkata Krishna Anjaneyulu,
3.Durgi Venkata Ravindra S/o Durg Venkata Krishna Anjaneyulu, All are R/o-H.No-1-6-36, Plot No:62, Anupuram colony, ECIL-Post, Hyderabad-500062.

The Plaintiff has filed the above suit for partition, separate possession, declaration and perpetual injunction against the Defendants and the matter is posted **to 14-06-2024** for your appearance either in person or through your counsel before the XXVII Addl.Chief Judge, City Civil Court, Secunderabad. Please make it convenient to appear before the above Court **by 10.30 AM** failing which necessary orders will be passed in your absence.

//By order/
Vasantrao Deshpande
Advocate
1-1-283/B, Flat No.301-B, Goutam Towers, Opp: me-Seva, Chikkadpally, Hyderbaad-5000020 Mobile: 99495 59896
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE cum XII ADDITIONAL METRO POLITAN MAGISTRATE, CYBERABAD, AT: RAJENDRANAGAR
O.S.NO.209 OF 2024

Between:
T.Samuel Krupavar and 2 others
...Plaintiffs
And
The Tahsildar, Gandipet Mandal, R.R. District and All concerned
... Defendants

The General public is hereby informed that my clients 1). T.Samuel Krupavar, S/o.late Thirlapuram Swamy Das, 2). T.Sharath Kumar, S/o.late Thirlapuram Swamy Das, 3). T.Madhulatha Esther, D/o. late Thirlapuram Swamy Das,. have filed the above suit in O.S.No. 209 of 2024 to declare them as legal heirs and successors of their mother Late T.Amala, W/o.Late Thirlapuram Swamy Das.That Hon'ble Court was pleased to order notice to the All concerned General public in the above suit inviting objections for the above Suit filed by the Plaintiffs. In case, any person(s) have any objections, claims or interest to the above suit, they shall appear in person or through counsel before the Hon'ble I Additional Junior Civil Judge cum XII Additional Metropolitan Magistrate, Cyberabad at Rajendranagar **on 24-06-2024 at 10:30 A.M.** failing which the above matter will be decided on merits &any objections received thereafter will not be entertained.

//BY ORDER OF THE COURT
M/s.ANITHA RAGHAVULA
Advocate
Office: # 7-31/2c,LNS Colony, Hydershahkote, Near Suncity, Bandlaguda Jagir, Rajendranagar, RR District. Cell: 9666662751

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :MALKAJGIRI
O.S.No.596 of 2022

Between:
Smt.Rajamanikam Nirmala and another
...Plaintiffs
And
M.Venu Samuel and others
...Defendants

To
1)Smt.Karpagam W/o.LatePandu, aged about 50 yrs Occ:Housewife
2)M.Hemanth S/o.Late M.Pandu, aged about 17 yrs Occ: Student
3)M.Arvind S/o.Late M.Pandu, aged about 15 yrs Occ: Student
(Defendant No.3, 4 & 5)
(No.2 & 3 being minors, rep.by their mother Smt.Karpagam ie., No.1 herein and No.1,2 & 3 are R/o.H.No.18-397, Mallikarjuna Nagar, Near: Plastic Shop, Malkajgiri-500 047)

Please take notice that the Plaintiffs herein filed the above suit against No.1 to 3 of you (ie., Defendant No.3 to 5 in the above suit) and others, for Partition and separate possession and for declaration to declare the alleged Regd.Settlement Deed Doct.No. 5653 of 2015 Dt.16-03-2015 and Regd.Sale Deed Doct.No.4963 of 2022 DT.11-07-2022 and all other documents if any executed by the Defendants in favour of any other persons in respect of Suit Schedule Property as Null and Void and not binding on the Plaintiffs and the said suit stands posted **to 10-05-2024** for your appearance. If you fail to appear **on 10-05-2024 at 10-30 A.M.** the matter will be decided in your absence.

//By the Order of the Court//
L.SRINIVAS PATEL
Advocate
Office at H.No.8-1-110/111 Shivajinagar, Secunderabad – 500 003 (T.S.)

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
M.V.O.P.NO.486 OF 2022

BETWEEN:
B.RAVI KUMAR REDDY
And another
...PETITIONERS
A N D
P.BALAJI And others
...RESPONDENTS

To
R-1 P.BALAJI, S/o Not known, Aged about 50 yrs, Occ:Business, R/o EWS 605, Road No.2, Hyderabad. (Owner of TATA Ace Bearing No.AP 29 TB 3378)
R-2 SYED WAJEED, S/o Maqbool, Aged about 47yrs, Occ: Business, R/o 4-26-79/14/1, Suleman Nagar, Attapur, Rajendranagar, Ranga Reddy District. (Owner of TATA Ace Bearing No.AP 29 TB 3378)
R-4 SYED MAJEED, S/o Syed Zahed Miya, Aged about 42 yrs, Occ: Driver, R/o 18-13-811/5, Bandlaguda, Chandrayangutta, Hyd -500 005. (Owner of TATA Ace Bearing No.AP29TB 3378)

NOTICE

The Petitioners herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act, 1989 and Rule 475/1B of A.P.M.V.Rules, 1989, against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted **to 13.05.2024 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
G.RATHNAM REDDY,
Advocate,
11-6-227, Pochamma Bagh, Beside GHMC Office, Saroor nagar, Ranga Reddy District
Cell No.9912658614

ప్రధాని మోడీని కలిసిన ఎమ్మెల్సీ వాణిదేవి



నవతెలంగాణ-బేగంపేట

ప్రధాని నరేంద్ర మోడీని వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్ఠన్ చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి బుధవారం రాజ్ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పి.వి.నరసింహ రావుకు భారత రత్న పురస్కారానికి ఆమె మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మోడీని వావిలాల ఖాదీ ఖండువాతో సత్కరించారు. అనంతరం ఆమె రచించన స్వామి రామానంద తీర్థ మొదలగు పుస్తకాలను ప్రదానికి బహుకరించారు.

పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ అన్నారు. బుధవారం సాయంత్రం యూసఫ్ గూడా డివిజన్, శ్రీనగర్ కాలనీ డివిజన్‌లలో ఆయన ప్రచార వాహనంలో తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోట అని మరొకసారి ఎంపీ అభ్యర్థిని గెలిపించి నిరూపించుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. యువకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించి సీఎంకు బహుమతిగా ఇద్దాం

- తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఓయూ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ



నవతెలంగాణ-ఓయూ

తీన్మార్ మల్లన్నను గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇద్దామని తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఓయూ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ అన్నారు. తీన్మార్ మల్లన్నను బుధవారం వారి ఆఫీసులో ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కేసీఆర్ కుటుంబ పాలనపై అలుపెరుగని పోరాటం చేసి జైలు జీవితం గడిపి, ప్రాణాలను పణంగా పెట్టి కేసీఆర్ నియంతృత్వ ,అప్రజాస్వామిక విధానాలపై పోరాడుతూ విద్యార్థి ,నిరుద్యోగ యువత, సబ్బండ వర్గాల గొంతుకై నినదించిన తీన్మార్ మల్లన్నను సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం వరంగల్ నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని గుర్తు చేశారు. విద్యావంతులు, నిరుద్యోగ యువత తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుని, అనునిత్యం తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం ఆలోచించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని కోరారు.



ప్రచారంలో వేగం పెంచిన బీఆర్ఎస్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ లో గత మూడు రోజులుగా బీఆర్ఎస్ నాయకులు, మహిళలు ఎన్నికల ప్రచారం స్పీడ్ పెంచారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు ఉదయం, సాయంత్రం బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సుజాత ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ కండువాలు మెడలో వేస్తూ, కారు గుర్తుపై ఓటు వేసి పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి, లక్ష్మీ, నాగమణి, లలిత, మహిళలు పాల్గొన్నారు.



హబీబా సుల్తానా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ లోని స్వరాజ్ నగర్‌లో కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ సతీ మణి హబీబా సుల్తానా గత నాలుగు రోజులుగా ఉదయం, సాయంత్రం ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ ను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం స్థానిక మహిళలతో కలిసి ప్రచారాన్ని ముమ్మరం చేశారు .ఈ సందర్భంగా హబీబ సుల్తానా మాట్లాడుతూ బోరబండ అంటేనే కాంగ్రెస్ కంచుకోట అని, ఇక్కడ ఉన్న బీఆర్ఎస్ నాయకులు, మహిళలు అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. బోరబండలో కాంగ్రెస్‌కు పూర్తి మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోరబండలోని మహిళలు భారీగా పాల్గొని ప్రతీ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ టోపీలు పెట్టి, కండవాలు వేసి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు.



ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

- తలసేమియాపై అవగాహన అవసరం
- కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్లో అవగహన కార్యక్రమంలో వక్తలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రిజల్యూషన్ సెంటర్ ఆఫ్ ఫీటల్ మెడిసిన్ అండ్ మార్గం ఫౌండేషన్ సహకారంతో తలసేమియా డే సందర్భంగా బుధవారం కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ ఆడిటోరియంలో తలసేమియా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ ఆర్.వీ. కర్ణన్ పాల్గొని మాట్లాడారు. తలసేమియా వ్యాధి భారాన్ని తాగించేందుకు ప్రభుత్వం స్క్రీనింగ్ సేవలను టీ-డయాగ్నస్టిక్ సెంటర్లలో ఉచితంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. తలసేమియా అనేది బలహీనపరిచే రక్త రుగ్మత అని, ఈ పరిస్థితుల్లో హిమోగ్లోబిన్ అణువులు సరిగ్గా ఏర్పడవని, మైనర్ తలసేమియాలో తేలికపాటి రక్తహీనత ఉంటుందని, ప్రధాన తలసేమియాలో తీవ్రమైన రక్తహీనతతో జీవితాంతం రక్తమార్పిడి అవసరమన్నారు. అనంతరం కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.వీ. గురవా రెడ్డి మాట్లాడుతూ తలసేమియా వల్ల కలిగే హిమోగ్లోబినోపతి, రక్తహీనత గురించి వైద్యులందరూ తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరు తలసేమియా స్క్రీనింగ్ పరీక్షలు చేయంచుకునేలా ప్రోత్సహించాలాన్నారు. పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ తలసేమియా నిర్మూలనకు ప్రజల్లో లోతుగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పీడియాట్రిక్ హెమటో-ఆంకాలజిస్ట్ డాక్టర్ రమణ దండమూడి మాట్లాడుతూ తెలుగు హిమోగ్లోబినోపతితో బాధపడుతున్న పిల్లలతో కలిసి పనిచేసిన తన అనుభవంతో తలసీమియాతో బాధపడుతున్న పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడంతోపాటు సమాజంగా వారికి ఎలా సాయం చేయవచ్చు వివరించారు. తల సేమియా వ్యాధిగ్రస్తులు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి నిలోఫోర్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ ఉషారాణి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని తెలంగాణ ఐఏపీ కోశాధికారి డాక్టర్ ఆర్.ఎస్.వీ శ్రీకష్ణ తెలిపారు. గత నెల రోజులుగా వైద్యులు అనేక విద్యాసంస్థలకు వెళ్లి తల సేమియా గురించి అవగాహన కల్పించడమే కాకుండా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనను కల్పించినట్లు రిజల్యూషన్ సెంటర్ ఆఫ్ ఫీటల్ మెడిసిన్ డైరెక్టర్ డాక్టర్ చిన్మయి రాత తెలిపారు. కార్యక్రమంలో మర్గం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నాబాత్ లక్ష్మ్యాన్ని తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీ పూర్తిచేయాలి

- పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతి సౌకర్యాలు కల్పించాలి
- హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం ఆర్వో, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారని.. అదే స్ఫూర్తితో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని హైదరాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఏఆర్వోలతో రిసెప్షన్ టీమ్, వీఎస్, ఏఎమ్ఎఫ్, ఎఫ్ ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాల బలోపేతం తదితర అంశాలపై నిర్వహించిన సమావేశంలో ఆయన ఏఆర్వోలకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ, ఈవీఎంల సెగ్రిగేషన్, వీవీ ప్యాట్లలో లోడింగ్, కమిషనింగ్ కార్యక్రమాలను బాగా చేశారని.. అదే స్ఫూర్తితో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతీ సెగ్మెంట్‌లో ప్రీసైడింగ్, అసిస్టెంట్ ప్రీసైడింగ్ అధికారులకు పోలింగ్ డే రోజు ఏం చేయాలనే దానిపై కౌంటర్ వైస్ స్టాఫ్‌కు శిక్షణ ఇవ్వాలని ఏఆర్వోలకు సూచించారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను 100శాతం పంపిణీ జరిగేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతి సౌకర్యాలు తాగునీరు, కరెంట్, టాయిలెట్స్, కూలర్స్ ఉన్నాయా లేదా అని సెక్టోరల్ అధికారులు, ఏఆర్వోలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించాలన్నారు. ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ బృందాలను బలోపేతం చేయాలన్నారు. నగదు, మద్యం అక్రమంగా రవాణా కాకుండా చూడాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో భోజనాలు అందేలా ఫుడ్ యాక్షన్ ప్లాన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకటాచారి, ఈఆర్వో ఎలక్షన్ తహసీల్దార్ జహురోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ప్రచారం

- పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు

నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండి, బౌద్ధ నగర్ డివిజన్లలో బుధవారం సాయంత్రం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు పాల్గొని హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచి అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తున్నదని, అదే విధంగా కేంద్రం లో మార్పు వచ్చి యావత్ దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలంటే అది కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడేం సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మిక హక్కులను హరిస్తున్న బీజేపీని ఓడించండి



- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

కార్మిక హక్కులను హరిస్తున్న బీజేపీ ఓడించాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తుకారం గేట్ భవన నిర్మాణ కార్మికుల కార్నర్ మీటింగ్ సాయిబాబా ఆలయంలో బుధవారం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక నాయకులు గౌరీ నాగరాజ్ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక పోరాటాలతో, త్యాగాలతో కొట్లాడి కార్మికులు సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించేందుకు ప్రతీ కార్యకర్త క్రియాశీలకంగా పని చేయాలని కోరారు. పదేండ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ.. ప్రజలకు ఉపయోగపడే ఏ పని చేయలేదని, నిరంతరం మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయా లబ్ది పొందుతూ ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపరచడం, ప్రశ్నించే ప్రతిపక్ష నేతల గొంతులను నొక్కుతూ ఈడీ, సీబీఐలను ఉసిగోల్పుతూ అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు తాకట్టు పెట్టడం చేస్తుంది అన్నారు. కానీ దేశ అభివృద్ధి కోసం ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రిజర్వేషన్లు తొలగించాలని బీజేపీ కుట్ర చేస్తున్నదన్నారు. ఇక బీజేపీ తోక పార్టీ బీఆర్ఎస్‌కు ఓటేస్తే మోరీలో వేసినట్టే అని ఎన్నికల తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగు కాబోతుందన్నారు. ఈ కార్నర్ మీటింగ్ లో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి చెట్టుకింద శ్రీనివాస్, సీపీఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, భవన నిర్మాణ కార్మిక నాయకులు రవి, కుమారస్వామి, రాములు, సాయిలు, నాగరాజు రమేష్, రాజు, మోసీన్, శేఖర్, మల్లేష్, సల్మాన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దానం నాగేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం



- కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్‌లో, హెచ్ఎఫ్ నగర్, సైట్ వన్, శ్రీరామ్ నగర్ బస్తీలలో, కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై ఓటు వేసి పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు యువకులు భారీగా పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్‌కే మా మద్దతు



- రాష్ట్ర గంగిరెద్దుల సంక్షేమ సంఘం

నవతెలంగాణ - బంజారాహిల్స్

దేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్‌కే తమ సంపూర్ణ మద్దతని రాష్ట్ర గంగిరెద్దుల సంచార కుల సంక్షేమ సంఘం తెలిపింది. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష,ఉపాధ్యక్షులు జిల్లెల్ల నరసింహ,ఆవుల ఎల్లయ్యలు మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసే పార్టీని గెలిపించుకునేందుకు తమ సంఘం సమావేశం నిర్వహించిందని తెలిపారు. ఎల్బీనగర్ మల్కాజిగిరి మేడ్చల్ తదితర ప్రాంతాలలో సుమారు 50 వేల మందికి పైగా తమ సామాజిక వర్గానికి చెందిన ప్రజల నివసిస్తున్నారని తెలిపారు. వారందరినీ ప్రజాస్వామ్య విలువలను లౌకిక వాదాన్ని పరిరక్షిస్తామని హామీ ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసేలా చైతన్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. వివిధ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్న తాము మల్కాజిగిరి ప్రాంతంలో సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం సంపూర్ణ మద్దతు ఇస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో సంగం వెంకటమ్మ లక్ష్మయ్య, నరసమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి
- ఫిల్లింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎండీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి పరిధిలోని పలు వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లను ఎండీ సుదర్శన్ రెడ్డి బుధవారం సందర్శించారు. కొండాపూర్, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, బంజారాహిల్స్, సోమాజిగూడ ఫిల్లింగ్ స్టేషన్స్ పరిశీలించారు. ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్న నీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 5 ఫిల్లింగ్ స్టేషన్స్‌లోని ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ తనిఖీ చేశారు. ట్యాంకర్లు, డ్రైవర్ల సంఖ్య, నీటి పరిమాణం తదితర వివరాల గురించి ఆరా తీశారు. రాత్రి సమయాల్లోనూ నీటి సరఫరా చేసి ట్యాంకర్ల డెలివరీ సమయాన్ని తగ్గించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ ట్యాంకర్ బుకింగ్, డెలివరీ టైమింగ్స్‌ను కచ్చితంగా లాగ్ బుక్‌లో రాయాలన్నారు. మరో 3 రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సూచించారు. నీటి కలుషిత నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వర్షం కారణంగా నీళ్ల నిలిచే ప్రాంతాల్లో డీసిల్టింగ్ చేయాలని చెప్పారు. మ్యాన్ హెూల్స్ ఓవర్ ఫ్లో అవ్వకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం టీవీ శ్రీధర్, జీఎం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే



- బీఆర్ఎస్ నాయకురాలు రాగిడి మౌనిక రెడ్డి

నవతెలంగాణ-బేగంపేట్

మల్కాజిగిరిని అభివృద్ధి చేసిన ఘనత, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ నాయకురాలు రాగిడి మౌనికరెడ్డి అన్నారు. బుధవారం బేగంపేట్ డివిజన్‌లో మయూరి మార్గ్‌లో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలకు ఎటువంటి సంక్షేమ పథకాలను అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని చెప్పి గ్యారెంటీలను పక్కన పెట్టారని ఆరోపించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

టీచర్లకు ఉచితంగా క్వెస్ట్ ట్రైనింగ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు బాగుంటే ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతుందని లయన్స్ ఇంటర్నేషనల్ క్వెస్ట్ ప్రోగ్రాంను డిజైన్ చేశారని లయన్ డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో బుధవారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇటీవలే 320 లయన్స్ క్వెస్ట్ ఫౌండేషన్ మల్టీపుల్ కో- ఆర్డినేటర్ పి.డి.జి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఓరియెంటేషన్, ప్లానింగ్ ప్రోగ్రామ్‌ను సికింద్రాబాద్‌లోని హెూటల్ మినర్వా గ్రాండ్‌లో నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో 320 ఏ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్లు డి.కోటేశ్వరరావు, డా.జి.మహేంద్రకుమార్ రెడ్డి 2024-2025 సంవత్సరానికి గాను క్వెస్ట్ ప్రోగ్రాంకు చైర్‌పర్సన్‌గా మాధవరావు, కో - ఆర్డినేటర్స్ గా మహబూబ్ నగర్ జిల్లాకి చెందిన శ్రీహరిని, తనను (డా.హిప్నో పద్మా కమలాకర్)ను నియమించారన్నారు. విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, క్యారెక్టర్ ఎడ్యుకేషన్, పాజిటివ్ బిహేవియర్, సోషల్ అండ్ ఎమోషనల్ లెర్నింగ్ ,అభ్యసనా సామర్థ్యాలు, సేవా తత్వాన్ని, అలాగే నైపుణ్యవృద్ధి, యువకుల సాధికారతకు మద్దతు ఇవ్వడం కోసం, వారిని విలక్షణంగా తీర్చి దిద్దడం కోసం , ప్రభుత్వ/ ప్రయివేటు టీచర్లకు ఉచితంగా క్వెస్ట్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ట్రైనింగ్ ఇవ్వడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువతలో ఆధునిక జీవనంలోని సంక్లిష్టతలను , సవాళ్లను ఎదుర్కొనే తత్వం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఐడీఆర్ సునీల్ కుమార్, లయన్ కె.రేణుక, డాక్టర్ లక్ష్మీమూర్తి , పి.డి.జి.గోవింద రాజు క్వెస్ట్ ప్రోగ్రాం ఆవశ్యకత , విశిష్టతల గురించి వివరించారన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

- సీపీఐ(ఎం) సికింద్రబాద్ జోన్ నాయకులు టి.మహేందర్



నవతెలంగాణ-ఓయూ

బీజేపీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) సికింద్రబాద్ జోన్ నాయకులు టీ.మహేందర్ పిలుపునిచ్చారు. బీజేపీ బంధిఖాన నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం ,ఓటు తో బీజేపీ ని ఒడిద్దాం అని బుధవారం బుక్‌లెట్ ను సీపీఐ(ఎం) సికింద్రాబాద్ జోన్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా టీ.మహేందర్ మాట్లాడుతూ. బీజేపీ ప్రభుత్వం మతోన్మాద విధానాలను అమలు చేస్తూ దేశంలో ఐక్యత లేకుండా విచ్చనం చేసే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు,మైనార్టీలను బీసీలను అవమాన పరుస్తూ దళిత సామాజిక వర్గానికి అడుగు అడుగునా అవమానాలకు గురిచేస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వంలో మహిళల కు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్ళీ బీజేపీని గెలిపిస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందన్నారు. మతం పేరుతో దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు దాటినా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. అందుకే బీజేపీ అభ్యర్థులను ఓడించాలని, సికింద్రబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపాల్,మధు, సాయిలు,పాతిమా , గోవిధమ్మ లు పాల్గొన్నారు.



నిరుపేదలతో కనుమత రెడ్డి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రజలకు సేవ చేయాలన్న ధృఢ సంకల్పంతో ఉండే నాయకులు చాలా అరుదుగా ఉంటారు. ఆ కోవకు చెందిన వారే కనుమత రెడ్డి కృష్ణారెడ్డి. బుధవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా వేడుకలను నిరుపేదలతో జరుపుకున్నారు. అనంతరం బంజారాహిల్స్‌లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేసే అవకాశం అందరికీ దక్కదని దక్కిన అవకాశాన్ని అందిపుచ్చుకోవడం కొందరికే సొంతమవుతుందన్నారు. ఆ అవకాశం ప్రజల రూపంలో దేవుడు మనకు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. నిరుపేదలతో కలిసి భోజనం చేస్తున్న అనుభూతి ఎప్పటికీ మరువలేనిది తెలిపారు.

సీపీఐ(ఎం)ను బలపర్చండి..ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన



నవతెలంగాణ-బోడుప్పల్

భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ..దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ అనేది వామపక్ష ఉద్యమాలతోనే సాధ్యమని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కోడానికి భువనగిరిలో జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ మతాన్ని అడ్డుపెట్టుకోని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నదని పేర్కొన్నారు. మరోసారి మోడీ గెలిస్తే మనుషులు బతకడానికి కూడా ఇబ్బంది పడాల్సిన దుస్థితి వస్తుందని తెలిపారు. మేడిపల్లి మండల పరిధిలో నివాసం ఉంటున్న భువనగిరి పార్లమెంటు ఓటర్లు సీపీఐ(ఎం)కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చక్రిపురం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-కాప్రా

చక్రిపురం కాలనీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు మొగిలి రాఘవరెడ్డికి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, నారెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అనీల్, బుచ్చన్నగారి శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.



ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రచారం



నవతెలంగాణ-ఉప్పల్

ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఉప్పల్ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బుధవారం దేవేందర్ నగర్ కాలనీలో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం. వినోద, ఉప్పల్ డివిజన్ ఇన్‌చార్జి భీష్మాచారి, ఉప్పల్ నాయకులు జే. వెంకన్న, లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు హలీం, తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యం నగర్‌లో బండారి పర్యటన



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు డివిజన్ పరిధిలోని సుబ్రమణ్యం నగర్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం పర్యటించారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి డ్రయినేజీ నీరు పొంగి ఇండ్లోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని బాధితులను బుధవారం పరామర్శించారు. వర్షాలు మరో రెండు రోజులు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, రాజిరెడ్డి, రహీం, సాయిరెడ్డి, కాలనీవాసులు నాగేందర్, శ్రీహరి గౌడ్, దాసు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రచారం చేయాలి : బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జిలు, నాయకులు వచ్చే మూడు రోజులు పట్నం సునీతారెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ విస్తృత ప్రచారం చేయాలని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ సూచించారు. బుధవారం ఆమె అధ్యక్షతన సిరి గార్డెన్స్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రానున్న మూడు రోజుల్లో ఇంటింఇంటికీ ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ పేద కుటుంబాలను ఆదుకున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత రైతులకు రుణమాఫీ చేస్తుందని తెలిపారు. పంట నష్ట పరిహారం కింద ఎకరానికి రూ.10 వేలు ఇవ్వనుందని చెప్పారు. ఈ అంశాలను జనాల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి చేతి గుర్తుకు ఓటేసేలా ప్రచారం చేయాలని బూత్ కమిటీ ఇన్‌చార్జిలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్ ఇన్‌చార్జి సంజీవరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రసాద్, సీతారాంరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభుగౌడ్, బాల్ రెడ్డి, యాదగిరి, పోచయ్య గౌడ్, శ్రీకాంత్ యాదవ్, గోపాల్, కేవీ ఎల్ఎన్‌రావు, ఆనంద్ బూత్ కమిటీల మహిళా సభ్యులు పాల్గొన్నారు.

వాసవీ మిత్రమండలి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వాసవీ మిత్రమండలి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ క్రాస్‌రోడ్డులో అమావాస్య అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం కుషాయిగూడకు చెందిన వృద్ధురాలు మాలే వరమ్మకు ఈనెల ఫించన్ రూ. 1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి తిరుమలేశ్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు చెన్న చక్రపాణి గుప్తా, అశోక్ గుప్తా, కార్యదర్శులు నవీన్ గుప్తా, సంతోష్ గుప్తా, శ్రీధర్ గుప్తా, కిషోర్, కృష్ణమూర్తి గుప్తా, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, తదితరులున్నారు.

గోస్పెల్ బాపిస్ట్ చర్చిలో క్రిస్టియన్లతో ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కాప్రా

క్రీస్ట్ గోస్పెల్ బాపిస్ట్ చర్చి హెచ్‌బీ కాలనీ క్రిస్టియన్లతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రైస్తవులు బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు క్రిస్టియన్లను ఓట్ల కోసం వాడుకుంటున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ మాత్రమే క్రిస్టియన్లకు అండగా ఉందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నాన్ లోకల్‌కు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లూరి అంజయ్య, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తదితరులున్నారు.

బీఆర్ఎస్ అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి
- జవహర్ నగర్‌లో భారీ రోడ్డు షో..



నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం జవహర్ నగర్‌లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జవహర్ నగర్‌లో అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు అయినా ఏ ఒక్క అభివృద్ధి పని మొదలుపెట్ట లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలన్నీ వారంటీ లేనివని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు స్థానికేతరులనీ, తాను స్థానికుడనని తనను గెలిపిస్తే మల్లన్నకు తమ్ముడిగా మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ వచ్చాక కరెంటు, వాటర్ కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఐదేండ్లు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా నా సొంత డబ్బుతో జవహర్ నగర్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంటుకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్లు మునిగాల సతీష్ కుమార్, జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, మేకల లలిత యాదవ్, నాయకులు మేకల అయ్యప్ప, బండ కింది ప్రసాద్ గౌడ్, మేకల భార్గవ్ రామ్, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కాప్రాలో..



బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ బూత్ నంబర్ 35, 36, 37ల్లో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరి నవీన్ గౌడ్, బంక వెంకటేష్, దామోదర్, గౌస్ పాల్గొన్నారు.

కార్పొరేటర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో..



లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బుధవారం మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ఫేజ్-2లో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు.



మేడ్చల్‌లో..

మేడ్చల్ మండల పరిధిలోని రైలాపూర్ గ్రామంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఎస్.రవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి రాగిడిని గెలిపించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. తెలంగాణకు ఒక్క పైసా పెట్టని కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేసి రాష్ట్రాన్ని ఆగం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రామ్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తలంబ్రాలకు ఓట్లు పడవు

- మోడీ సర్కారు రాష్ట్రానికి చేసిందేమీ లేదు
- మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేయాలి
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శ్యామేల్



నవతెలంగాణ-బోడుప్పల్

దేశ ప్రజలకు సేవ చేయకుండా కేవలం తలంబ్రాలు పంచితే ఓట్లు పడవని, మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని, దక్షిణ భారతదేశంలో మోడీ హవా ఉండబోదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శ్యామేల్ అన్నారు. బుధవారం బోడుప్పల్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ బయటకు కనపడని పేదల వ్యతిరేకి అని అన్నారు. దేశంలో బీజేపీ మరోసారి గెలిస్తే ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని, రాజ్యాంగాన్ని మారుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కిషోర్ గౌడ్, నత్తి మైసయ్య, అసర్ల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డి దగ్గర 70 వేల దొంగ ఓట్లున్నాయి

- వాటితోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు
- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి దగ్గర 70 వేల దొంగ ఓట్లు ఉన్నాయని, ఆ ఓట్లతోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సంచలన ఆరోపణ చేశారు. ఇప్పుడు కూడా అవే ఓట్లతో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసిరేగడి, జ్ఞానాపూర్ 7, 8వ వార్డుల్లోని క్రిస్టియన్ కమ్యూనిటీ సభ్యులతో మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వజ్రేష్ యాదవ్ మాట్లాడారు. దేశానికి మళ్లీ స్వాతంత్ర్యం రావాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు. లౌకిక దేశంలో బీజేపీ విభజించి పాలించిందని ఆరోపించారు. మల్కాజిగిరి సమస్యలు పరిష్కారం కావాలంటే పట్నం సునీతారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకుడు థామస్, సునీతామహేందర్ రెడ్డి అల్లుడు హిమదీప్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, కౌన్సిలర్లు రాజకుమారి సుధాకర్, అంతోనమ్మ ఫిలిప్స్, లక్కిరెడ్డి శ్రీలతా శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్, కోమలత, చర్చి పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు



నవతెలంగాణ - మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన 15వ వార్డు కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్, 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జితోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి వజ్రేష్ యాదవ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, వైస్ చైర్మెన్ చీర్ల రమేష్ కురుమ, కౌన్సిలర్లు జాకట దేవ, పెంజర్ల స్వామి యాదవ్, నడికొప్పు నాగరాజు ముదిరాజ్ (చాపరాజు), బత్తుల శివ కుమార్ యాదవ్, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, బత్తుల మధుకర్ యాదవ్, సాటే నరేందర్, పానుగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కీసర

రాంపల్లిలోని శ్రీమహంకాళి అమ్మవారి ఆలయంలో బుధవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీరాజరాజేశ్వరి (ఎస్ఆర్ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామారం లలిత నరేందర్‌గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నప్రసాద వితరణ చేపట్టినట్లు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సుధీర్‌గౌడ్, సుమన్ గౌడ్, వినోద్‌గౌడ్‌లు తెలిపారు.ప్రతీ నెల అమావాస్య పర్వదినం సందర్భంగా అన్నదానం చేస్తామ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి ఆలయ కమిటీ చైర్మెన్ ఎలాసాని భూమయ్య యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా..అన్నదానం గొప్పది


-మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



జవహర్‌నగర్‌లో..

అన్ని దానాల్లో కన్నా..అన్నదానం గొప్పదని మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని శ్రీవాసవీ కల్యాణ మండపంలో అమావాస్య సందర్భంగా ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ప్రతీ అమావాస్యకు అన్నదానం నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులను అభినందించారు.

వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఓవ్యక్తి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆకుల సరిత, భర్త డేవిడ్(50) దంపతులు బాలాజీ నగర్‌లోని శ్రీరామ్ నగర్‌కాలనీలో ఉంటున్నారు. ఈ నెల ఒకటో తేదీన డేవిడ్ గుట్కా కొనడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లి, తిరిగి రాలేదు. బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించక పోవడంతో బుధవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో అతడి భార్య ఫిర్యాదు చేసింది. అతడి ఎడమ చేతిపై ఆంగ్లంలో సరిత అనే టాటూ ఉంటుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా అతడికి మతిమరుపు, మద్యం సేవించే అలవాటు ఉందని, రెండేండ్ల క్రితం ఇలాగే కన్పించకపోతే 21 రోజుల తర్వాత ఘట్కేసర్ గుర్తించినట్లు డేవిడ్ భార్య తెలిపారు.

ముస్సిపల్ ఉద్యోగుల పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

- అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి వెంకట గోపాల్



నవతెలంగాణ-జవహర్‌నగర్

మున్సిపల్ ఉద్యోగులకు పీఆర్సీ, పే స్కేల్ వెంటనే అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి వెంకట్ గోపాల్ అన్నారు. పీఆర్సీ కమిటీ పిలువు మేరకు బుధవారం పీఆర్సీ రెకమండేషన్ గురించి పీఆర్సీ చైర్మెన్, కమిటీ సభ్యులకు వారు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ ఉద్యోగులపే స్కెల్స్‌పై సవరణలు, మూడు మేనేజర్ పేస్కేల్ వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకొని మూడు స్థాయిలలోని మేనేజర్ పోస్టును సూపరింటెండెంట్‌గా మార్పు చేయాలని పీఆర్సీ కమిటీ చైర్మెన్‌కు వివరించారు. ఇందుకు కమిటీ చైర్మెన్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఓటర్ స్లిప్స్ అందజేయాలి : మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రతీ పోలింగ్ బూత్‌లో బీఎల్‌వోలు ప్రతి ఒక్కరికీ ఓటర్ స్లిప్స్ అందేలా కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కమిషనర్ బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ స్లిప్స్ పంపిణీ వేగవంతం చేయాలన్నారు. ఇటీవల చనిపోయిన వారి వివరాలను సేకరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో వాటర్, కరెంట్ మొదలగు మౌలిక వసతులు ఏర్పాట్లను బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ స్లిప్స్ సక్రమంగా పంపిణీ చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ పాండు, కృష్ణా రెడ్డి, మెప్మా సీవో భార్గవి, బీఎల్‌వోలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ సిద్ధాంతం



- రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్

నవతెలంగాణ-శామీర్‌పేట

పేదల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ సిద్ధాంతామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి శామీర్ పేట మండల ఇన్‌చార్జి నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బుధవారం మూడుచింత లపల్లి మండలంలోని కోల్తూరు, ఆనంతారం, నారాయణపూర్ గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేసి పట్నం సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, ఎంసీపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాథం పాల్గొన్నారు.

అల్వాల్‌లో..



మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతారెడ్డికి మద్దతుగా తెలంగాణ జన సమితి నాయకులు కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం బాటన్‌గూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోడీని గద్దెదింపడానికి అన్ని పార్టీలు ఏకం కావాలని తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాక ర్ అన్నారు. కార్యక్రమంలో కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఓంకార్, చంద్రమౌళి, చారి ఉన్నారు.

కీసరలో..



మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర నాయకులు అనీల్‌రెడ్డి, కందాడి అంజిరెడ్డిలు అన్నారు. బుధవారం కీసర మండలం, గోధుమకుంట గ్రామంలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో గోధుమకుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చీర కుమార్, మంచాల శ్రీనివాస్, అనీల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పట్నం సునీతారెడ్డి గెలుపుతో అభివృద్ధి'



నవతెలంగాణ-కాప్రా

మల్కాజిగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు కోరారు. సునీతారెడ్డి గెలుపుతో పారిశ్రామిక వేత్తల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. బుధవారం పట్నం సునీతారెడ్డి గెలుపు కోసం చర్లపల్లి పారిశ్రామిక వేత్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పట్నం మహేందంర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రెసిడెంట్ గోవింద్ రెడ్డి, చైర్మెన్ రోషి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ధనపాల్ రెడ్డి, సీతారాంరెడ్డి, రాఘవ రెడ్డి, ప్రసాద్, కోర్డినేటర్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజవర్గం సెగ్మెంట్ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలో భాగంగా ఈనెల 13వ తేదీన జరుగు ఎన్నికలలో భాగంగా గురుమూర్తి నగర్ - జడ్పీహెచ్‌ఎస్, నిజాంపేట్ జడ్పీహెచ్‌ఎస్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, లొయోల జూనియర్ కాలేజీ, ఆల్వాల్ నందు స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ అండ్ రెసెప్షన్ సెంటర్స్‌ను డా.ప్రియాంక శుక్ల ఐపీఎస్, జనరల్ అబ్జర్వర్ ఇన్స్పెక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ.వి.నర్సింలు, ఈఆర్‌ఓ, కుత్బులాపూర్ నియోజవర్గం సెగ్మెంట్, గండిమైసమ్మ, బాచుపల్లి తహశీల్దార్లు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు 10 వరకు అవకాశం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి గౌతమ్

నవతెలంగాన-సీటీబ్యూరో



ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఈ నెల 10 వ తేది వరకు అవకాశం ఉందని, అర్హులు వినియోగించుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియ కొనసాగుతుందని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్టు ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎన్నికల అధికారి కోరారు.

కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుంది



- ఏఐసీసీ అబ్జర్వర్, తమిళనాడు
  ఎంపీ.సిన్నమలై జ్యోతిమణి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని ఏఐసీసీ అబ్జర్వర్, తమిళనాడు ఎంపీ.సిన్నమలై జ్యోతిమణి కాంగ్రెస్ శ్రేణులను ఉత్తేజపరిచారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరా మారం సిటీ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సన్నాహక సమావేశం కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమెతో పాటు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ బండ్రు శోభారాణి, రాష్ట్ర కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి లు హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు గడచిన పదేండ్లలో ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోనే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పునరుద్ధరించారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం బూత్ స్థాయిలో ప్రతీ కార్యకర్త పనిచేయాలని, పిలుపునిచ్చారు. సబ్బండ వర్గాలను అక్కున చేర్చుకొని సమన్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ అని పేద బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేకూరుతుందని అన్నారు. కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కేకేఎం ట్రస్ట్ చైర్మెన్ కూన శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జోత్స్నా శివారెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జహంగీర్ భాయ్, పలు డివిజన్ల అధ్యక్షులు, వివిధ విభాగాల పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐదు రోజులు కష్టపడితే ఐదేండ్లు ప్రజల కోసం..



- కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కేవలం ఐదు రోజులు కష్టపడితే వచ్చే ఐదేండ్లు ప్రజల కోసం 24 గంటలు అందుబాటులో ఉంటానని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆమె నియోజకవర్గం పరిధిలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధి ఫతేనగర్ డివిజన్లలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం తన గెలుపుకు బాటలు వేస్తాయని అన్నారు. లక్ష ఓట్ల మెజార్టీతో గెలవనున్నట్లు ఆమె ఆత్మ విశ్వాసాన్ని ప్రకటించారు. బండి రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో ఇండియా కూటమి 400 సీట్లు గెలుచుకుని రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పవనాలు బలంగా వీస్తున్నాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. యువతకు విద్యా ఉపాధి కల్పన హామీ, మహిళల స్వయం సమృద్ధి వంటి పథకాలు ఎన్నో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం. ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పి.నాగిరెడ్డి, రమేష్, పుష్పా రెడ్డి, రమాదేవి, రాధా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి



- శ్రమ శక్తి అవార్డు గ్రహీత
  ముద్దాపురం మదన్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ అన్నారు. మంగళవారం రాత్రి ఎదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలి ఏడుగురు దుర్మరణ చెందారు. సమాచారం అందుకున్న కార్మిక నాయకుడు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు ఎలాంటి సేఫ్టీ ప్రికేషన్స్ లేకుండా సుమారుగా ఒక 10, 12 అడుగుల షెడ్లు వేయించి, ఒక పది కుటుంబాలని పెట్టి పనిచేయిస్తున్నారని తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కన్స్ట్రక్షన్ చేయిస్తున్నటువంటి, కాంట్రాక్టర్ లైసెన్స్ రదు చేసి, చనిపోయినటువంటి కార్మికుల కుటుంబాలకి న్యాయం చేయాలని లేనిచో కార్మిక సంఘాలని పిలిపించి, పెద్ద ఎత్తున ధర్నా చేసి వాళ్లకు న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. బాధిత కుటుంబాలను ఓదార్చి, తానున్నానని భరోసా కల్పించారు. కార్మిక నాయకులు కే.సుభాష్, కే.రాంబాబు, కూన నాయకులు ఉన్నారు.



అలోవేరాతో శిరోజ సమస్యలకు చెక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాలుష్య కారకాల కలయిక తరచుగా నిస్తేజంగా, పొడిగా ఉండే, చింపిరి జుట్టుకు దారితీస్తుంది. కఠిన జలాల (హార్డ్ వాటర్)కు ఎక్కువగా గురి కావడం వల్ల నష్టం మరింత తీవ్రమవుతుంది. అది జుట్టును నిస్తేజంగా, చిట్లి పోయేలా చేస్తుంది. ఈ చింపిరిని నియంత్రించడానికి, జుట్టుకు చక్కటి పోషణను అందించడానికి ప్రభావవంతమైన మార్గం సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్‌లో పాల్గొన్నడం. కలబంద ఏండ్లుగా వేసవిలో ఇష్టపడే వాటిలో ఒకటి! అలోవేరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ విశిష్ట మిశ్రమం శిరోజాల్లోకి పది పొరల దాకా చొచ్చుకు పోతుంది. జుట్టు చింపిరి కాకుండా తోడ్పడతుంది. శిరోజ వద్ధిని పెంచడం, జుట్టు పలచన అయ్యేందుకు దారి తీసే హెయిర్ ఫాల్ (వెంట్రుకలు రాలిపోవడం)ను నిరోధించేందుకు అలోవేరా గొప్ప దినుసుగా పేరొందింది. అలోవేరా విటమిన్లు, మినరల్స్ మాదుకు, జుట్టుకు పోషణను అందిస్తాయి. శిరోజాలను పటిష్ఠం చేస్తాయి. అవి చిట్లిపోకుండా చూస్తుంది. చుండ్రును తగ్గిస్తుంది.

శిథిలావస్థలో ఉన్న గృహాల నివేదిక ఇవ్వాలి



- కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

శిథిలావస్థలో ఉన్న గృహాలను సర్వే చేసి నివేదిక ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ టౌన్ ప్లానింగ్ అధికారులను అదేశించారు. బుధవారం కమిషనర్ టౌన్ ప్లానింగ్ సీసీపీ రాజేంద్రప్రసాద్ నాయక్‌తో కలిసి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో మాన్సూన్ ప్రిపరెడ్నెస్‌పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలా కరణంగా ఎలాంటి ప్రమాద సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను అదేశించారు. సర్కిల్ వారీగా శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను గుర్తించాలని వాటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సెల్లార్‌లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన నిర్మాణాలు, ప్రహరీ గోడలు, సెల్లార్‌ల తవ్వకం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. తప్పకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా సంబంధిత నిర్మాణదారులకు సూచించాలన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలం అయితే వారే భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమ తమ సర్కిళ్ల పరిధిలో ప్రమాదాలు జరగకుండా తీసుకున్న చర్యలతో పాటు శిథిలావస్థకు చేరిన నిర్మాణాల పట్ల పూర్తి నివేదికను ఈ నెల 18లోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరంలో గుర్తించి, తీసుకున్న చర్యలు, ఈ సంవత్సరంలో గుర్తించి తీసుకోబోయే ముందస్తు చర్యల పై పూర్తి నివేదిక అందజేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశించారు.

కాంగ్రెస్‌నే గెలిపిద్దాం



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని ఈ పార్లమెంట్ ఎన్నికలలో, ఆల్విన్ కాలనీ డివిజన్ నుంచి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో పాదయాత్ర చేస్తూ, ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ.. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్ గౌడ్, టి.నరసింగరావు, భాస్కర్, మహిళా నాయకరాళ్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వైద్యాధికారులకు సీపీహెచ్‌సీ శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓలు, ప్రోగ్రాం అధికారులు, మాస్టర్ ట్రైనర్‌లతో కలిసి పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, బస్తీ దవాఖానలు, పల్లె దవఖానాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వైద్యాధికారులకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సీపీహెచ్‌సీ శిక్షణను నిర్వహించారు. జిల్లాలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల పనితీరు, సీపీహెచ్‌సీ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ పాత్రలు, బాధ్యతలను ప్రసారం చేయడం కోసం కలెక్టరేట్‌లోని డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రమించని వ్యాధుల స్క్రీనింగ్, సమగ్ర నిర్వహణ, ప్రాథమిక నేత్ర సంరక్షణ సేవలు, ప్రాథమిక ఈఎన్‌టీ సంరక్షణ సేవలు, స్క్రీనింగ్, మానసిక ఆరోగ్య రుగ్మతల ప్రాథమిక నిర్వహణ, ప్రాథమిక దంత ఆరోగ్య సంరక్షణ, ప్రాథమిక వద్ధాప్య ఆరోగ్య సంరక్షణ సేవల గురించి చర్చించారు.

చేవెళ్ల గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా



- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

చేవెళ్ల గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయం అని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ కాల నీ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మ గాంధీ నగర్ కాలనీ వాసులు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కి పూర్తి మద్దతు తెలియచేయ డం చాలా గొప్ప విషయం అని, అందరికి కృతజ్ఞతలు తెలి యజేశారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసా నిని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కి కానుకగా ఇద్దాం అని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్నారని, ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకుల పై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప ఈ రాష్ట్రాని కి చేసింది ఏమీ లేదు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన
  కార్యదర్శి ఏసురత్నం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం జరిగిందని మండిపడ్డారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కొడులుగా తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి కార్మికులందరూ తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కేసీఆర్ గతంలో కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేస్తానని చెప్ప, ఏ ఒక్కరిని కూడా పర్మనెంట్ చేసిన దాఖలాలు లేవు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం జరిగిందని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతున్నది కార్మిక సంఘాల మద్దతు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్న సందర్భంగా కార్మికులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కె.రవిచందర్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి, బొడ్డుపల్లి కిషన్, బి.వెంకటయ్య, కోశాధికారి హరినాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ 26 కులాలకు న్యాయం చేస్తాం



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేసిన 26 కులాల జేఏసీ నాయకులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలోని బీసీ జాబితాలో గల 26 కులాలకు న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ మేరకు గాజులరామారం డివిజన్ గాజుల రామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 26 కులాల జేఏసీ నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పక్షపాత ధోరణితో, ఏకపక్ష నిర్ణయంతో తెలంగాణలోని బీసీ జాబితా నుంచి 26 కులాలను తొలగించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు న్యాయం చేస్తారని భరోసా ఇచ్చారు. జేఏసీ నేతలు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దగాకోరు రాజకీయాలకు స్వస్తి పలికే విధంగా, మా హక్కులను కాపాడుకునేందుకు జేఏసీని ఏర్పాటు చేసుకుని, గత అసెంబ్లీ ఎన్నికల్లో మా జేఏసీ పిలుపుమేరకు మా 26 కులాలకు చెందిన అన్ని కులాలు బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే ఓడించడం జరిగిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతును కాంగ్రెస్ పార్టీకి వేసే విధంగా జేఏసీ తరఫున నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 26 కులాల జేఏసీ నాయకులు కందిబోయిన శ్రీనివాస్, గొల్లు బాబురావు, శ్రీరాం, బొడ్డేపల్లి యుగంధర్, ఎమ్మెస్ నాయుడు, ఎం.సత్యనారాయణ, శ్రీనివాస్ రావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఉదాసీనత వల్లే నాసిరకం నిర్మాణాలు



- రైజిన్ నిర్మాణ సంస్థ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి ప్రహరీ గోడ కూలింది. అధికారులు, బిల్డర్ల యాజమాన్యాలపై ఉదాసీనతతో వ్యవహరించడం వల్లనే ఈ ప్రమాదాలు చోటు చేసుకున్నాయని సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘటన సంఘటన స్థలానికి వెళ్లి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైజిన్ నిర్మాణ సంస్థ భద్రత వైఫల్యాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందన్నారు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ప్రశాంతిని ఈ ఘటనపై ప్రశ్నించగా ఘటన జరిగిన నేపథ్యం వైఫల్యాలను ప్రభుత్వ అనుమతులను పరిశీలించి పంపుతామన్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి, నిర్మాణ సంస్థ అధికారులపై చర్యలు చేపడతామని తెలిపారు. కాలనీ వాసులు ఈ నిర్మాణం అక్రమమని ప్రభుత్వ భూమిలో పక్కనే ఉన్న చెరువు స్థలాన్ని ఆక్రమించి, ప్రహరీ గోడ నిర్మాణం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. అతి తక్కువ కెపాసిటీ గల డ్రయినేజీ పైపు లైనులకు బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ డ్రయినేజీ కనెక్షన్లు ఇవ్వటం ద్వారా డ్రయినేజీ వ్యవస్థ ధ్వంసం అయిందని స్థానికులు వాపోతున్నారు. నిజాంపేట్ మున్సిపల్ ప్రాంతంలో నిర్మిస్తున్న అనేక నిర్మాణాలపై సర్వే నిర్వహించి, అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధికారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ప్రేక్షక పాత్ర వహిస్తున్నట్లు, అదే విధంగా అధికారులు నిర్మాణ సంస్థల దరఖాస్తులను సక్రమంగా పరిశీలించకుండా అనుమతులను యదేచ్ఛగా మంజూరు చేస్తున్నారని స్థానిక ప్రజానీకం ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐటి ఏ.నాయకులు, రెవిన్యూ మాణిక్యం, యాదయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాదయాత్ర..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోషామహల్ నియోజకవర్గం గన్ ఫౌండ్రి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ప్రజలను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కలిసి అభ్యర్థించారు. తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలని కోరారు. బుధవారం డివిజన్ పరిధిలోని బొగ్గుల కుంట, నర్సరీ బాగ్, జగనాథ్ బడా, వెస్లీ బాగ్, కండ స్వామి లేన్, గుజరాత్ గల్లీ, గడి ఖానా, హనుమాన్ టెకడి, జగనాథ్ బడా ప్రాంతాలు ఆయన పాదయాత్ర చేస్తూ జనం కోసం నేను అనే నినాదంతో ప్రజలోకి వెళ్లి నన్ను గెలిపిస్తే ప్రజలకు అందు బాటులో ఉండి సేవ చేస్తానన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు శీలం సరస్వతి, దిలీప్ ఘణటె, తెలంగాణ శేఖర్‌చారి, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు 2024 నేపథ్యంలో 07-మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గంలోని 049-ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఈవీఎంలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తులను, పేర్లను లోడింగ్ చేసిన అనంతరం వాటిని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, స్ట్రాంగ్ రూమ్ భద్రత సిబ్బంది, పొలిటికల్ పార్టీ అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం మెషిన్లను భద్రపరిచారు. వాటిని పోలింగ్ రోజున ఉపయోగిస్తారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఎల్బీనగర్ -మహేశ్వరం
గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 28వ డివిజన్ శ్రీ నిలయ టౌన్షిప్ కాలనీలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీవాసులను కోరారు. ఈ ప్రచారంలో డివిజన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - బడంగ్‌పేట్



బీజేపీని ఓడిద్దాం..

ఉపాధి హామీని రక్షించుకుందాం

- సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించి..జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకుందామని సీపీఐ(ఎం) నాయకులు నర్సింహ, గుండె శివ కుమార్‌లు ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలం లస్కర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీల పనులను సీపీఐ(ఎం) బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, చట్టాలను రక్షించుకోవాలంటే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర జరిగిందని ఆరోపించారు. గతంలో ఉపాధి హామీ కూలీలకు టెంటు, పనిచేసే చోట చిన్న పిల్లల రక్షణ కోసం మనుషులను ఏర్పాటు చేశారని, గడ్డపార మొన పదునుకు 60 రూపాయలు ఇచ్చేవారని గుర్తు చేశారు. అలాగే ఎండాకాలంలో ప్రతి గ్రూపుకు 30 రూపాయలు ఇచ్చేవారని, ఆకస్మికంగా పనిలో గాయాలు తగిలితే మెడికల్ కిట్టుతో పాటు వైద్యానికి డబ్బులు ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం పై సౌకర్యాలను తీసివేసి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం కమ్యూనిస్టుల సహకారంతో తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం పేదలకు అన్నం పెడుతుందని తెలిపారు. నేడు బీజేపీ ప్రభుత్వం దానికి తీసివేయడానికి ప్రయత్నం చేస్తున్నదని, అందుకే బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలను కోరారు. పేదల సమస్యలపై ప్రశ్నించే గొంతుక, భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జాంగీర్‌ను గెలిపించాలని ఉపాధి కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌ను కలిసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్కులో పలువురు వాకర్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కారు గుర్తుకు ఓటేసి, రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని వాకర్స్‌ను కోరారు. పార్కులను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఉన్న పార్కులు దేశంలో మరెక్కడా లేవని అన్నారు. ఎప్పుడు అందుబాటులో ఉండే రాగిడి లక్ష్మారెడ్డిని ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, తోట రాజశేఖర్, భాస్కర్ గంగపుత్ర, జగన్నాథ్ రెడ్డి, కుమార్, టీంకు, ఆశిష్, రవి, శ్రీధర్, పలువురు వాకర్స్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ సభను విజయవంతం చేద్దాం




- దేప భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ అభ్యర్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ ఈ నెల 9న సాయంత్రం 5 గంటలకు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న సభను విజయవంతం చేద్దామని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఆర్కేపురం వాసవీ కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణాపురం డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేతతో కలిసి ఆయన మాట్లాడారు. పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారానికి వస్తున్న రాహుల్ గాంధీకి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. చేవెళ్లలో రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ నేత, బొడ్డుపల్లి మహిందర్, యాదవ రెడ్డి, సురేష్, గోపాల్ రెడ్డి, పగడాల శ్రీశైలం, పురుషోత్తం, సైదులు, కృష్ణ మణికంఠ, శ్రీను, శ్రీకాంత్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



- ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ -నాగోల్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్‌లో రాజీవ్ స్వగృహ ఏ, బి, సి బ్లాక్‌లో గ్రేటర్ కమ్యూనిటీలో బుధవారం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. చేతి గుర్తు మీద ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీగా ఆడబిడ్డ పట్నం సునీతా మహేందర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, రోడ్డు అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ మోహన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

40 మందిపై సస్పెన్షన్ వేటు

- ఎన్నికల విధులకు హాజరు కాని 40 మంది పీఓ, ఏపీఓలపై సస్పెన్షన్
- హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల విధులకు గైర్హాజరైన 40 మంది పీఓ, ఏపీఓలను సస్పెండ్ చేసినట్టు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ విధుల నిర్వహణ డ్యూటీలు కేటాయించిన వివిధ శాఖలకు చెందిన 40 మంది పీఓ , ఏపీఓ లు శిక్షణ తరగతులకు గైర్హాజరవడంతో పాటు ఎన్ని మార్లు ఎస్ఎంఎస్ పెట్టినా, రిమాండర్ చేసిన శిక్షణ తరగతులకు హాజరు కాలేదని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం (ఆర్.పి యాక్ట్)1951 ఉల్లంఘన కింద వారందరినీ సస్పెండ్ చేసినట్లు డీఈఓ తెలిపారు. పీఓ, ఏపీఓ లకు ఈ నెల 9,10 వ తేదీలలో మూడవ దశ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నందున అట్టి శిక్షణ తరగతులకు గైరాజరైనచో వారిపై కూడా ఇదే తరహా చర్యలు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి హెచ్చరించారు.

సస్పెండైన వారు..

స్కూల్ ఎడ్యుకేషన్ శాఖకు చెందిన కె.యాదవరెడ్డి, ఎం.సుహాసిని, మహ్మద్ సలావుద్దీన్, హఫ్స ఖుద్సియ, జకిర షహీన్, గీత, కె.మాధురి, బి.పావని, సి.ఆర్. అరుణ కుమారి, ఎస్. మరియా గోరెట్టి, ఆర్. లక్ష్మణ్ కుమార్, శ్రీలత, రవి నిరంజని, ఎ.రాధ, డి.నాగరాజు, వి.కవిత, సాదిక్ ఉన్నిసా బేగం, ఎం. మోహన్ రాజ్, శ్రీమతి టి. శౌరిలమ్మ పి శుభ చైత్ర, ఈ. వేణుగోపాల్, మొహమ్మద్, షమీ యుద్దీన్, మహమ్మద్ అయూబ్ ఖాన్, ఖాజా తాఖీ యుద్దీన్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, కాలేజ్ ఆఫ్ సైన్స్‌కు చెందిన జె. వెంకటేశ్వరరావు, డాక్టర్ బి .అశోక్, డాక్టర్ బి. రవీందర్ రెడ్డి, డాక్టర్ పి సోమేశ్వర్, నిజాం కాలేజీకి చెందిన డాక్టర్ ఎం. లక్ష్మణ్, డాక్టర్ అప్పు నాగేశ్వరరావు, పరిమళ కులకర్ణి, కోటి ఉమెన్స్ కళాశాలకు చెందిన డాక్టర్ శ్రీమతి పి ఆర్ సుష్మ కే దత్తాత్రేయ, డాక్టర్ ప్రియ కుమారి ఓయూ మెయిన్ క్యాంపస్ కి చెందిన చింతపట్ల శ్రీనివాస్, జి శ్రావన్య డి ఆర్ డి ఎల్ కు చెందిన ఎల్. యుగంధర్, కాలేజ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌కు చెందిన సైదా శ్యాంస్ అలియా, కె.సరితలను సస్పెండ్ చేయుటకు ఆయా శాఖలకు సిఫారసు చేసినట్లు రోనాల్డ్ రోస్ తెలిపారు.

కాసానికి మద్దతుగా ప్రచారం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజుకు మద్దతుగా బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ పరిధిలో ఉన్న బాలాజీ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గణేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు బొర్ర మాధవరెడ్డి, భద్రునాయక్, తిరుపతి, అమర్ సింగ్, చిరంజీవి, నర్సింగ్, కృష్ణ, శ్రీను, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



బాటసారులకు ఉచిత మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం రైతు బజార్ రోడ్డులో హిల్ కాలనీ పేజ్ టు ఏ కోటర్స్ రోడ్ నెంబర్ 2 కాలనీవాసుల ఆధ్వర్యంలో బాటసారులకు బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి తమ వంతు సహాయంగా కాలనీవాసులు తల కొంత డబ్బులు వేసుకొని గత వారం రోజుల నుండి మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీ మాజీ అధ్యక్షుడు మారం సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ రోజుకు 100 లీటర్ల మజ్జిగను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నెల రోజుల వరకు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గుప్తా, పెంటయ్య ఆర్ అశోక్, చక్రపాణి, బిక్షపతి, మహేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, యాదగిరి, ఈ వెంకటేష్ గౌడ్, చంద్రయ్య గౌడ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించండి : కార్పొరేటర్



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 41వ వార్డు కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ గ్రామంలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని కోరారు. కేంద్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మనం కీలకం కాబోతున్నామని, అందుకే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు గోపి యాదవ్, శేఖర్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి



నవతెలంగాణ - హయత్‌నగర్

విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ చందర్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం..హయత్‌నగర్ ముదిరాజ్ కాలనీకి చెందిన ఆలకుంట్ల జమ్ములయ్య తన భార్య పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. అతని స్వస్థలం నాగర్ కర్నూల్ జిల్లా. రోజు మాదిరిగా భార్యాభర్తలు తన ముగ్గురు పిల్లలతో కలిసి చెత్త సేకరణకు ఆటోలో వెళ్లారు.పెద్ద అంబర్‌పేట సన్ రైజ్, కుంట్లూర్ వద్దకు రాగానే భార్య చెత్త సేకరణకు వెళ్లగా భర్త ఆటోలో ఉండగా శివ శంకర్(05) బహిరంగ ప్రదేశంలో మూత్రం పోస్తుండగా.. నిన్న వీచిన గాలి వానకు విద్యుత్ తీగలు తెగి పడి ఉండగా అది బాలుడి కుడి కాలుకు తగిలింది. అది గమనించిన తల్లిదండ్రులు ఆ బాలుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. బాలుడి మృతికి కారణమైన పెద్ద అంబర్ పేట విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్టు పోలీసులు తెలిపారు.

చేవెళ్లలో రంజిత్ రెడ్డి విజయం ఖాయం



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జీ.రంజిత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్‌లోని 29వ డివిజన్ వెంకటాద్రి నివాస్ కాలనీలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ జీ.రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నందు కుమార్, గట్టు బాలకృష్ణ, నయనా చారి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి (బాబు), సంజీవ రెడ్డి, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు కావాలా..

అపాయింట్మెంట్ ఉంటేే తప్ప కలువని వ్యక్తి కావాలా..?



- కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

ఆపదలో ఉండి ఆదుకోమని వచ్చిన ప్రజలకు అండగా ఉండే ఆపద్బాంధవుడు కావాలా.. అపాయింట్మెంట్ ఉంటే తప్ప కలవని వ్యక్తి కావాలా..? ఆలోచించండని చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్ ఆధ్వర్యంలో లెనిన్ నగర్ నుండి నందీహిల్స్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఎంపీగా ఉన్న సందర్భంలో అనేక అభివృద్ధి పనులు చేశానని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. ఎవరైనా ఎప్పుడైనా తనను కలవచ్చని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యమంలో మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ జిల్లెల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, కార్పొరేటర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'జీఎస్ఐ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి'



నవతెలంగాణ - నాగోల్

జీఎస్ఐ సంస్థలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ఉద్యోగి, ఇతర సిబ్బంది జిఎస్ఐ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ ఇంచార్జి ఏ డి జి మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ లలన్ ప్రసాద్ సింగ్ కోరారు. నాగోలు డివిజన్‌లోని బండ్లగూడలో గల జిఎస్ఐ సంస్థలో నూతన ఏడీజీగా బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ జిఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ సెక్రెటరీ మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో సంస్థ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సన్మానించి, ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మధిర సత్యనారాయణ మాట్లాడుతూ జిఎస్ఐ సంస్థలో దీర్ఘకాలికంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని ఏడిజి. లలన్ ప్రసాద్ సింగును కోరారు. ఇంచార్జ్ ఏ డీజీగా బాధ్యతలు స్వీకరించిన లలన్ ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ జిఎస్ఐలో నెలకొన్న సమస్యలను గుర్తించి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా జిఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణ, అసోసియేషన్ ప్రతినిధులు ఈ. చంద్రయ్య, బి. ఆనంద్ కుమార్, బి కె అమర్నాథ్, ఎం. చెక్రెశ్వర్, బి. విజయ్ లక్ష్మి, ఏ. మేఘరాజ్, జీ. యాదగిరి, డి. దయానంద్, ఏ మహేష్, కె. అనిల్ కుమార్, రాజ కుమార్ రాజ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది

- ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ - నాగోల్

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సికింద్రాబాద్ జోన్, ఆర్యవైశ్య సంఘం ఆదికెమెట్ బౌద్ధ నగర్ ఆధ్వర్యంలో అదేవిధంగా కొత్తపేట శ్రీ వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో, శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నే వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ కార్యక్రమాలల్లో ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బెలిదె నర్సింహా రావు గుప్త, రవి కుమార్, ప్రభాకర్, శ్రీనివాస్, భుషెట్టి శ్రీనివాసులు, శ్రీ శైవ క్షేత్ర పీఠం రాష్ట్ర మేనేజర్ కోటేశ్వర రావు, నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిత హేమ, పాండు గుప్త, భువనగిరి శ్రీనివాస్ , కొత్తపల్లి రమేశ్ , శ్రవణ్, బిక్షపతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | మే 9, 2024 | www.navatelangana.com

మాజీ గవర్నర్ తమిళి సైను కలసిన జాట్ సభ్యులు



నవతెలంగాణ-కల్చరల్

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (జాట్) రాష్ట్ర కోర్ కమిటీ అధ్యక్షుడు పీ.బాల స్వామి, కార్యదర్శి జూలూరి రమేష్, భాగ్య నగర్ నగర అధ్యక్షుడు చిలుకూరి అఖిలేష్‌లు బుధవారం తెలంగాణ మాజీ గవర్నర్ తమిళ సై సౌందరాజన్‌ను కలసి అసోసియేషన్ డైనందిని అందజేశారు. వారు మాట్లాడుతూ రాజ భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి గవర్నర్‌గా తమిళ్ సై ప్రజలకు చేరువయ్యారని అన్నారు. తమిళ సై జాట్ సభ్యులను అభినందిస్తూ జాతీయ వాద జర్నలిస్టుగా వృత్తిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ లక్ష్మీకాంత్ అనిల్ సత్యం సిద్దు పాల్గొన్నారు.

కళా సుబ్బారావు సాంస్కృతిక రంగ ఆప్తుడు



నవతెలంగాణ-కల్చరల్

కళా సుబ్బారావు ఎందరో ఔత్సాహికుల కళా కారులకు త్యాగరాయ గానసభ వేదిక అందించి ప్రోత్సహించిన సాంస్కృతిక రంగ ఆప్తుడు అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ కొనియాడారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో గాన సభ పూర్వ అధ్యక్షుడు కళా సుబ్బారావు జయంతి సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని రంగస్థల ప్రముఖులు తుర్లపాటి రామచంద్రరావుకు కళా సుబ్బారావు స్మారక నాటక పురస్కారం బహుకరించి మాట్లాడారు. సుబ్బా రావు గాన సభ వ్యవస్థీకరణలో ప్రధాన పాత్ర పోషించి సుదీర్ఘ కాలం అధ్యక్షునిగా వివిధ కళా ప్రక్రియల కళా కారులకు తన వంతు సహకారం అందించారన్నారు. అయన సామాజిక కార్యకర్తగా వ్యాపారవేత్త గానూ జంట నగరాల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని వివరించారు. సన్మానం స్వీకరించిన తుర్లపాటి రామచంద్ర రావు మాట్లాడుతూ నాటక రంగంలో తన విశేష కృషికి కళా సుబ్బారావు అందించిన సహకారం విస్మరించలేనిది అన్నారు. ఆయనకు పౌరాణిక నాటకం హరి కథ, శాస్త్రీయ సంగీతం అంటే మక్కువ ఎక్కువ అని చెప్పారు. కళా సుబ్బారావు సహచరులతో కలసి నాటిన మొక్క గాన సభ నేడు వారి కుమారులు నిర్వహణలో సమున్నత స్థానం సంపాదించుకున్నదని ప్రశంసించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తమ తండ్రి సుబ్బ రావు పేరును పాడు చేయకుండా గాన సభ వైభవాన్ని కొనసాగిస్తున్నమని తెలిపారు. పురస్కార గ్రహీత రామచంద్ర రావుకు సుబ్బారావుకు ఉన్న సన్నిహిత సంబంధం గుర్తు చేశారు. వేదిక పై సినీ నిర్మాత రామ సత్యనారాయణ, సామాజిక సేవకులు పీఎస్‌ఆర్. మూర్తి కళా పోషకుడు గుదిబండి వెంకట రెడ్డి తదితరులు పాల్గొని సుబ్బారావు సేవలు విశ్లేషించారు.

అద్దంకి దయాకర్ పై బీజేపీ నేతల ఫిర్యాదు



నవతెలంగాణ-కీసర

కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ హిందువుల ఆరాధ్యదైవం శ్రీ సీతారాములపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ పై జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మంచాల మహేందర్ ఆధ్వర్యంలో కీసర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్యకు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంచాల మహేందర్ మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుడు పై జగన్మాత సీతామాత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అద్దంకి దయాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ హిందువులకు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే భద్రాచలం వెళ్లి ఆ సీతారాములు దర్శనం చేసుకుని తలనీలాలు ఇచ్చి సాష్టాంగ నమస్కారం చేసి చేసిన పాపాన్ని కడుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మునిగంటి సురేష్, సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, బొగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గణపురం శ్యాంసుందర్ శర్మ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కప్పరగల్ల కర్ణాకర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రామారం మహేందర్ గౌడ్, ముదిరాజ్ పాల్గొన్నారు.

ఎన్నికల విధుల నిర్వహణకు జీహెచ్ఎంసీకి వాహనాల అందజేత

- జేటీసీ రమేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల నిర్వహణ కోసం రవాణాశాఖ జీహెచ్ఎంసీకి వాహనాలను సమకూర్చింది. ఇందులో భాగంగా నగరంలోని 15 నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారు లను, ఇతర సిబ్బందిని పోలింగ్ స్టేషన్లకు తరలించేందుకు ఆర్టీఏ శాఖ 397 వాహనాలను జీఎహెచ్ఎంసీకి అందజేసినట్టు హైదరా బాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సి.రమేష్ తెలిపారు. ఇందులో సెంట్రల్ జోన్‌కు 76, ఈస్ట్ జోన్‌కు 53, వెస్ట్ జోన్‌కు 89, నార్త జోన్‌కు 64, సౌత్ జోన్‌కు 115 వాహనాలతో పాటు 774 మినీ బస్సులు, 128 మ్యాక్సీ క్యాబ్స్(16సీట్లు) సమకూర్చినట్టు జేటీసీ చెప్పారు. కాగా, వెహికల్ పూలింగ్ కేంద్రాలకు ఆర్టీవో అధికారులను ఇన్‌చార్జులుగా నియమించగా.. వీరికి సహాయకులుగా ఒక్కోక్క ఆర్టీవోకు అయిదుగురు చొప్పున ఎంవీఐ, ఏఎంవీఐలను కేటాయించారు. ఉస్మానియా, కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం వద్ద ఖైరతాబాద్ ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, సీపీ వెంకటేశ్వర్ రావు, రెడ్డి కాలేజ్, అంబర్‌పేట్ ఇండోర్ స్టేడియం ఎల్. కిష్టయ్య, జేఎన్‌టీ యూ, పాలిటెక్నిక్ కాలేజ్ మాసబ్ ట్యాంక్, కోఠి ఉమెన్స్ కాలేజ్ ఎం.కిషన్, ఏవీ కాలేజ్, జీఆర్‌ఆర్‌సీడీఈ, వెస్లీ కాలేజ్ యర్రి స్వామి, కమలానెహ్రు పాలిటెక్నిక్, నిజాం కాలేజ్ జి.సదానందం, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, అరోరా కాలేజ్ జె.సురేష్ కుమార్, పర్వీందర్ రాజ్ ఇన్‌చార్జులుగా వ్యవహరించనున్నారు.

ట్రావన్కోర్ దేవస్వాం బోర్డు చర్యలపై ఆగ్రహం


- స్పాట్ బుకింగ్ సదుపాయం కొనసాగించాలి
- అయ్యప్ప భక్తులకు దర్శనాలు పాత పద్ధతిలో వర్చువల్ క్యూ పద్ధతి కొనసాగాలి
- అయ్యప్పధర్మ ప్రచార సభ అధ్యక్షుడు బేతి తిరుమల రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ట్రావన్కోర్ దేవస్వం బోర్డు చర్య తుగ్లక్ చర్యను తలపిస్తోందని, అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు అన్నారు. శబరిమల అయ్యప్ప దర్శనానికి స్పాట్ బుకింగ్ సదుపాయాన్ని నిలిపివేసి, ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా రోజుకు కేవలం 80 వేల మందికి పరిమితం చేసిన, ట్రావెన్కోర్ దేవ్‌స్వామ్ బోర్డు (టి.డి.బి)చర్యపై నిరసనలు వ్యక్తమవు తున్నాయి. దేవస్థానం బోర్డు చర్య తుగ్లక్ చర్యను తలపిస్తోందని, అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచార సభ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు అన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం పోలీసుల ఆధ్వర్యంలో, శబరిమల వర్చువల్ క్యూ వ్యవస్థ ప్రారంభమైందని, పెద్దగా సమస్యలు లేకుండా ముందుకు పోయిన వర్చువల్ క్యూ పద్ధతిని, రెండు సంవత్సరాల క్రితం పోలీసుల నుంచి, ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యంలోకి తీసుకుంది. అప్పటినుంచి సమస్యలు ప్రారంభమయ్యాయి. పోలీసులతో ఈగో సమస్య తీవ్రమై , గత శబరిమల సీజన్‌లో తీర్థయాత్ర దర్శనం కోసం, 12 గంటల నుండి 18 గంటల వరకు భక్తులు క్యు లైన్లలోనే వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. గత సంవత్సర కాలం పాటు, భక్తులు వచ్చిన సీజన్‌లో కూడా ఇంతకంటే ఎక్కువ సమయం దర్శనం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. స్పాట్ బుక్కింగ్ నిలిపివేయబడటానికి, అదనంగా ఆన్‌లైన్ బుకింగ్ మండల కాలం ప్రారంభమయ్యే ముందు, మూడు నెలల్లోపు ప్రారంభం కాబోతుంది. తిరుమల తిరుపతి దేవస్థానం పద్ధతిలో అమలు చేయడం జరుగుతుందని దేవాదాయ శాఖ బోర్డు చెబుతోంది కానీ, తిరుపతిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, బోర్డులు అందజేస్తున్నాయి. క్యూలో నిలబడిన భక్తులకు ఆహారం అందుతుంది. ఇక్కడ కనీసం నీరు కూడా అందించలేని పరిస్థితి, ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే దర్శనం అనుమతించడం, ఆన్లైన్ బుకింగ్ పై అవగాహన లేని భక్తులు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే, తమిళనాడు, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు కొత్త విధానం తెలియక పోవడం సమస్యలకు దారితీస్తుంది. ఈ సందర్భంలో గురువులతో పాటు, వివిధ అయ్యప్ప భక్తసంస్థలు, సంబంధిత వ్యక్తులకు సమావేశం ఏర్పాటు చేశారు. శబరిమల దర్శనం నుంచి తీర్థటకరే అకటుం.. నిర్ణయం పునరాలోచించాలి. లేదా సేవ శబరిమల క్యాంపెయిన్ పునఃప్రారంభించబడు తుందని, రద్దీని నియంత్రించడానికి శాస్త్రీయ అధ్యయనం అవసరమని ఏబీఏపీ నేషనల్ ప్రెసిడెంట్ అయ్యప్పదాస్ చెప్పారు.

శయన దృశ్యం పద్యాలు ప్రతీ తెలుగు వారి నోట



నవతెలంగాణ-కల్చరల్

తిరుపతి వేంకట కవులు రచించిన పండివోద్యోగ విజయాలు పౌరాణిక నాటకం పద్యాలు ప్రతీ తెలుగు వారి నోట ఇంట నాడు వినిపించెవని ప్రముఖులు అన్నారు. మే డే దినోత్సవం సందర్భం గా శివాని ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహణలో పాండవోద్యోగ విజయాలు లోని శయన దశ్యం కృష్ణ రాయబారం దశ్యం రసవత్తరంగా ప్రదర్శించారు.కష్ణ రాయబారంలో సాంబ శివ రెడ్డి, బాపనపల్లి శ్రీ రాం నంది అవార్డు గ్రహీత మల్లాది రమణలు వివిధ పాత్రల్లో నటించి దశ్యాల్ని రక్తి కట్టించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ప్రముఖ నటులు నాగేందర్, నరేష్ కుమార్, నాగేశ్వర రావు సుబ్బ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళా పోషకుడు పెరుమాళ్ బాల స్వామి దంపతులకు సత్కారం జరిగింది. సంస్థ నిర్వాహకుడు పరమేశ్వర్ కళా కారులకు మయూరి అవార్డ్స్ బహుకరించారు.

అకాల వర్షానికి కుదేలైన రైతు

- తడిసి మొలకెత్తిన వేరుశనగ
- దళారులకు ధాన్యం అమ్మకాలు

నవతెలంగాణ-అశ్వారావుపేట

వ్యయ ప్రయాసలకోర్చి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే తరుణంలో అకాల వర్షాలకు తడిసి ముద్దవడంతో రైతు పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో రబీ పంటగా వరి 1500 ఎకరాల్లో, వేరుశనగ 1000 ఎకరాల్లో సాగు చేశారు. వరి కోసి కల్లాల్లో ఉంచగా, వేరుశనగను యంత్రాలతో వొన్ను చేసుకుంటు న్నారు. మంగళవారం మధ్యాహ్నం అరగంట పాటు గాలులతో కూడిన భారీ వర్షానికి కల్లాల్లో ఉన్న వరి ధాన్యం, పొలంలో ఉన్న వేరుశనగ పంట పూర్తిగా తడిచిపోయింది. దాంతో తడిచిన ధాన్యాన్ని రైతులు దళారులకు ఎంతోకొంతకు అమ్మకానికి పెట్టారు. తడిచిన వేరుశనగ పంటను తిరగేసి ఆరబెడుతు న్నారు. వరి ధాన్యం కాంటాలైన లోడింగ్ కాకపోవడంతో తడిసింది.

అకాల వానలతో అపార నష్టం : సత్తెనపల్లి వెంకటేశ్వరరావు, రైతు

ఎనిమిది ఎకరాల్లో వేరుశనగ వేశా. ఎకరానికి కౌలుతో సహా రూ.80 వేలు పెట్టుబడితో సుమారు రూ.7 లక్షలు వ్యయమైంది. గత మూడు రోజులుగా వేరుశనగ తీసి యంత్రం ద్వారా పంటను వేరు చేస్తున్నాం. మంగళవారం వచ్చిన అకాల వర్షానికి తడిసి మొలకెత్తే పరిస్థితి ఏర్పడింది. అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు గానీ రైతుల వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు.

టెన్త్ ఐసీఎస్ఈ పరీక్షల్లో ఆకాష్ విద్యార్థిని టాప్ స్కోరర్

నవతెలంగాణ - హైదరాబాద్

నగరంలోని హిమాయత్ నగర్‌కు చెందిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) విద్యార్థిని పియా జాజు 10వ తరగతి ఐసీఎస్ఈ బోర్డు పరీక్షల్లో 99.6% స్కోర్ సాధించింది. పియా మూడు సబ్జెక్టుల్లో 100 శాతం మార్కులు సాధించింది. ఐసీఎస్ఈ బోర్డు ఇటీవల ఈ ఫలితాలను ప్రకటించింది. సైన్స్, సోషల్ స్టడీస్, కంప్యూటర్ అప్లికేషన్స్‌లో 100 శాతం, గణితం, ఆంగ్లంలో 99 మార్కులతో మొత్తం 498 మార్కులు పియా సాధించింది. ఆమె హిందీలో 97 మార్కులు సాధించింది. పియా జాజు అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు అభినందనలు తెలిపిన , ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) చీఫ్ అకడమిక్ అండ్ బిజినెస్ హెడ్ ధీరజ్ మిశ్రా మాట్లాడుతూ.. పియా అసాధారణమైన ప్రదర్శన పట్ల మేము ఎంతో గర్వపడుతున్నాము, ఆకట్టుకునే రీతిలో 99.6%తో 10వ ఐసీఎస్ఈ బోర్డ్ పరీక్షలలో నగరంలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాము. ఈ విజయం, ఆమె అకుంఠిత దీక్ష, పట్టుదల, ఆమె తల్లిదండ్రుల తిరుగులేని మద్దతు మరియు ఆకాష్ వద్ద అందించబడిన ప్రభావవంతమైన పరీక్ష సంసిద్ధత మరియు మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబిస్తుంది.

ఈ వేసవిలో ఈ పదార్థాలను మీ ఆహారంలో భాగం చేసుకోండి

నవతెలంగాణ - హైదరాబాద్

మండే వేసవి తరచుగా చర్మ సౌందర్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఎండలో తిరగడం వల్ల చర్మ నల్లబడడం, కమిలిపోవడం లాంటివి జరుగుతుంది. అందువల్ల చర్మ సౌందర్యాన్ని పెంపొందించుకునేందుకు కొన్ని ఆహార పదార్థాలను ఈ వేసివలో మన ఆహారంలో భాగంగా మార్చుకోవాలి. ప్రతీరోజూ గుప్పెడు బాదం పప్పులు - బాదం అనేది పోషకాలు అధికంగా ఉండే గింజ. ఇందులో మెగ్నీషియం, ప్రొటీన్, రిబోఫ్లావిన్, జింక్ మొదలైన 15 పోషకాలు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఈ (ఆల్ఫా-టోకోఫెరోల్) ఉంటాయి. అన్నింటికి మించి ఇది వృద్ధాప్య ఛాయలన తగ్గిస్తుందని నిరూపితం కూడా అయ్యింది. బాదం పప్పులు చర్మ ఆరోగ్యానికి అద్భుతంగా మేలు చేస్తాయి. అన్నింటికి మించి ఈ బాదం పప్పుల్ని వివిధ రకాలుగా వాడుకోవచ్చు మరియు ఇతర పప్పులు లేదా పండ్లతో కలిపి కూడా తినవచ్చు లేదా బాదం మిల్క్ రూపంలో కూడా తీసుకోవచ్చు.



నగరంలో ఆప్టిమా వెల్‌బీయింగ్ పేరిట హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో ప్రత్యేకమైన ఓపీడీ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్, హైదరాబాద్‌లో ఆప్టిమా వెల్‌బీయింగ్‌ను ప్రారంభించింది. ఈ ప్రత్యేకమైన ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ (ఓపీడీ) సబ్‌స్క్రిప్షన్ ప్లాన్, ప్రారంభంలో ముంబయిలో ప్రారంభించగా, హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, గురుగ్రామ్, ఘజియాబాద్, బెంగళూరు, పుణె మరియు జైపూర్‌లకు విస్తరించారు. ఆప్టిమా వెల్‌బీయింగ్ అనేది కంపెనీ ఫ్లాగ్‌షిప్ ప్రొడక్ట్ ఆప్టిమా సెక్యూర్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్‌కి యాడ్-ఆన్ ఇన్సూరెన్స్ పరిష్కరణ కాగా, ఇది దేశంలోనే అత్యధిక రేటింగ్ పొందిన ఆరోగ్య నగదు పరిహారాన్ని అందించే బీమా ఉత్పత్తులలో ఒకటి. భారతదేశంలో వైద్య ఖర్చులు మొత్తం ఆరోగ్య వ్యయంలో 45% కన్నా ఎక్కువగా ఉంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో ఆప్టిమా వెల్‌బీయింగ్‌లో, వినియోగదారులు నగదు రహిత సదుపాయాన్ని, అపరిమిత టెలి, వ్యక్తిగత కన్సల్టేషన్లు, డయాగ్నోస్టిక్స్ మరియు మందులపై 50% వరకు తగ్గింపుతో పాటు ఇంటివద్ద స్యాంపిల్ కలెక్షన్ సేవలను ఉచితంగా పొందవచ్చు.

'సుశ్రుత'ను ప్రారంభించిన అమెజాన్ ఇండియా

నవతెలంగాణ - హైదరాబాద్

ట్రక్ డ్రైవర్లు, వారి కుటుంబాల ఆరోగ్య సంరక్షణ అవసరాలకు ఆరోగ్య పరీక్షలు మరియు కన్సల్టేషన్ల అందుబాటును పరిష్కరించేందుకు ఈ చొరవను అందుబాటులోకి తీసుకు వచ్చారు. అమెజాన్ ఇండియా నేడు ట్రక్ డ్రైవర్లకు సమగ్ర ఆరోగ్యం, సంరక్షణ కార్యక్రమం 'సుశ్రుత'ను ప్రారంభిం చామని ప్రకటించింది. వేలాది ట్రక్ డ్రైవర్లకు ఉపాధి అవకాశాలను అందించే 350 మందికి పైగా ట్రక్కింగ్ భాగస్వాములతో అమెజాన్ కలిసి పని చేస్తుంది. తాము పని చేస్తూ, ఎక్కువ సమయం రహదారులపైనే గడిపే ఈ ట్రక్ డ్రైవర్ల ఆరోగ్య అవసరాలకు ప్రాధాన్యతనివ్వడమే ఈ చొరవ లక్ష్యం. అదనంగా, ఇది దీర్ఘకాలిక ఆరోగ్య పద్ధతుల గురించి అవగాహన పెంచుతూ, ట్రక్ డ్రైవర్లు మరియు వారి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుంది. ట్రక్ డ్రైవర్ల కోసం బెంగళూరు, మనేసర్ (హర్యానా), ముంబయి, మరియు దేశంలోని ఇతర ప్రాంతాలలో 70కి పైగా ఆరోగ్య పారామీటర్ల స్క్రీనింగ్ తో వరుస ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ప్రేమాంష్ ఫౌండేషన్, అంచల్ హెల్త్ సెంటర్ మరియు డాక్‌ఆన్లైన్ వంటి ఎన్‌జీఓల సహకారంతో శిబిరాలను నిర్వహించగా, జనవరి 2024లో బెంగుళూరులో మొదటి శిబిరాన్ని, ఇటీవల మానేసర్లో చివరి శిబిరాన్ని నిర్వహించారు. డ్రైవర్ల నుంచి చక్కని ప్రోత్సాహం అందడంతో ఈ శిబిరాలు గణనీయంగా విజయాన్ని దక్కించుకున్నాయి. భారతదేశంలోని అమెజాన్ ట్రాన్స్‌పోర్టేషన్ సర్వీసెస్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సింగ్ దీని గురించి మాట్లాడుతూ, "రోడ్డుపై ఎక్కువ గంటలు ఉండటంతో, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ట్రక్ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సవాళ్లను అమెజాన్ మేము గుర్తించాము. "సుశ్రుత" కార్యక్రమం ఈ సవాళ్లను పరిష్కరించడంతో పాటు, డ్రైవర్ల ఆరోగ్యాన్ని చక్కగా ఉండేలా చూసుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం ట్రక్ డ్రైవర్లు, వారి కుటుంబాల జీవితాల్లోసానుకూల మార్పును తెస్తుందని మేము హృదయపూర్వకంగా ఆశిస్తున్నాము" అని ధీమా వ్యక్తం చేశారు. సుశ్రుత కార్యక్రమం రక్త పరీక్షలు, కంటి మరియు దంత పరీక్షలతో సహా పలు రకాల స్క్రీనింగ్లను అందిస్తుంది. ట్రక్ డ్రైవర్లలో ఏవైనా ఆరోగ్య సమస్యలను గుర్తించి, నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా, శిబిరంలో ఆరోగ్య జాగృతి ప్రచారాలు, సెషన్లు నిర్వహించారు. ఇది ట్రక్ డ్రైవర్లు, వారి కుటుంబాలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించారు. డ్రైవర్లకు వారి ఆరోగ్య నివేదికలతో పాటు రెఫరల్ కార్డ్ అందించారు. వారితో పాటు వారి ముగ్గురు కుటుంబ సభ్యులకు టెలికన్సల్టేషన్ సేవలను అందుకునేందుకు అవకాశం కల్పించారు.



'కమలం'.. కలవరం

- గౌరవప్రద ఓట్ల కోసం టీడీపీతో 'బేరం'
- ఆంధ్రాలో పొత్తును సాకుగా చూపి ఖమ్మంలో మద్దతుకు యత్నాలు
- తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు
- ఎన్నికలకు వారముండగా ఇప్పుడీ మద్దతేంటని ప్రశ్న
- అసెంబ్లీ తరహాలోనే కాంగ్రెస్‌తోనే అంటున్న మెజార్టీ క్యాడర్



ఖమ్మంలో బుధవారం బీజేపీ, టీడీపీ నిర్వహించిన ర్యాలీలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు రామనాథం, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తదితరులు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో 'కమలం' శ్రేణుల్లో కలవరం నెలకొంది. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల కన్నా కమ్యూనిస్టు, కాంగ్రెస్ కోటగా చెప్పుకునే ఖమ్మంలో పాగా వేయాలని ఆ పార్టీ ఎత్తుగడ వేసింది. ఇందుకోసం సంపన్నుడైన తాండ్ర వినోద్‌రావును అభ్యర్థిగా ఎంచుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని ప్రకటించడం ఆలస్యమయ్యే సరికి.. రకరకాల అంచనాలతో ఉత్సాహంగా ప్రచారం నిర్వహించింది. ఒక దశలో ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న నామ నాగేశ్వరరావును తమవైపు తిప్పుకోవాలనే ప్రయత్నాలూ బీజేపీ నాయకత్వం చేసింది. ఎలాంటి పొత్తులు లేకుండానే ఒంటరిగా బరిలో ఉంటామన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. ఇప్పుడు ఖమ్మంలో టీడీపీతో జట్టు కట్టేందుకు నియోజకవర్గ నాయకత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుంది. గౌరవప్రదమైన ఓట్లు దక్కాలంటే ఏదో ఒక పార్టీతో జత కట్టక తప్పని స్థితిలో ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులను సాకుగా చూపి టీడీపీని తమ వైపు తిప్పుకునే యత్నాలు చేస్తోంది.

ఎన్నికలకు సరిగ్గా వారం ఉందనగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయానికి మంగళవారం వెళ్లిన బీజేపీ నాయకత్వం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అధికారికంగా మద్దతు కోరింది. పనిలో పనిగా బుధవారం టీడీపీతో, బీజేపీ కలిసి ఖమ్మంలో ర్యాలీ తీసింది. దీనికి టీడీపీ మెజార్టీ నాయకత్వం, కేడర్ దూరంగానే ఉంది.

> "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సిద్ధాంతాన్ని నమ్మిన బీజేపీ లోక్‌సభ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ఏ పార్టీ మద్దతు లేకుండానే ఖమ్మంలో కాషాయ జెండా ఎగురవేస్తానని ప్రకటించారు. చివరకు గౌరవప్రద ఓట్లు దక్కితే చాలనే స్థాయికి వచ్చారు. ఒంటరిగా వెళ్తే కనీస ఓట్లూ రావని ఎన్నికలు వారం ఉండగా టీడీపీ ఆఫీస్ మెట్లెక్కారని తెలుగు తమ్ముళ్లు విమర్శిస్తున్నారు. ఆయనిచ్చే ఎంగిలి డబ్బులకు ఆశ పడేవాళ్లం కాదంటున్నారు ఆ పార్టీ నాయకులు. తమకూ రాజకీయాలు తెలుసని టీడీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు అంటున్నారు." ఈ అంశం తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలకు దారితీసింది.

బీజేపీతో పొత్తుకు మెజార్టీ టీడీపీ క్యాడర్ విముఖత

బీజేపీతో పొత్తుకు మెజార్టీ టీడీపీ క్యాడర్ విముఖత వ్యక్తం చేస్తోంది. జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం గ్రూపు మినహా మిగిలిన వారు దీనిపై విముఖతతోనే ఉన్నట్టు తెలుస్తోంది. బీజేపీతో కలిసి టీడీపీ ఆఫీస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు సహా సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం ఇన్‌చార్జీలు దూరంగానే ఉన్నారు. మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి రామనాథంతో పాటు వైరా, పాలేరు ఇన్‌చార్జీలు చెరుకూరి చలపతిరావు, కొండబాల కరుణాకర్ మాత్రమే హాజరయ్యారు. బుధవారం ఖమ్మంలో నిర్వహించిన ర్యాలీలో రామనాథం మినహా మిగిలిన వారు కనిపించక పోవడం గమనార్హం. అశ్వారావుపేట ఇన్‌చార్జి స్వామి బీజేపీతో కలిసేది లేదని పత్రికాముఖంగా ప్రకటించారు. ఇంకా మెజార్టీ నాయకత్వం కూడా ఇదే అభిప్రాయంతో ఉంది. టీడీపీ జిల్లా వాట్సాప్ గ్రూప్‌లో వివిధ హోదాలో ఉన్న అనేక మంది బీజేపీతో పొత్తును వ్యతిరేకిస్తున్నారు. వినోద్‌రావు ఇచ్చే డబ్బులకు ఆశపడి తమ పార్టీలో కొందరు ఎన్నికలు వారం ఉన్నాయనగా బీజేపీతో కలిసి వెళ్తున్నారని.. దీనికి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆదేశాలు ఉన్నట్టు 'మసిపూసి మారేడు కాయ' చందంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

కాంగ్రెస్ వైపే మెజార్టీ క్యాడర్ మొగ్గు..

ఖమ్మం లోక్‌సభ పరిధిలో టీడీపీకి 50వేలకు పైగా కచ్చితమైన ఓటు బ్యాంక్ ఉంది. వీరిలో 80శాతం మందికి పైగా కాంగ్రెస్‌తోనే కలిసి వెళ్లాలనే అభిప్రాయాన్ని వివిధ సందర్భాల్లో వెలిబుచ్చుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి వెళ్లిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థిత్వం ఖరారు అయిన వెంటనే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా టీడీపీ కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరారు. ఐదారు రోజుల క్రితం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సైతం టీడీపీ కార్యాలయాన్ని సందర్శించి తన రాజకీయ ప్రస్థానం ఇక్కడి నుంచే ప్రారంభమైందని.. తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. సీపీఐ(ఎం), సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి సపోర్టుగా నిలవాలనే అభిప్రాయంతో మెజార్టీ టీడీపీ కేడర్ ఉన్న విషయాన్ని పసిగట్టిన బీజేపీ నాయకత్వం ఎలాగైనా ఆ పార్టీ ఓట్లను తమ వైపు తిప్పుకోవాలనే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. రాష్ట్రంలో ఎక్కడా లేనిది బీజేపీ ఖమ్మంలోనే తమతో కలవాలని ఒత్తిడి చేస్తుండటాన్ని టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఆంధ్రా రాజకీయాలతో ముడిపెట్టి తమను లొంగదీసుకోవాలనే ప్రయత్నాలను మెజార్టీ నాయకత్వం, కేడర్ వ్యతిరేకిస్తోంది. మోడీ మార్కు రాజకీయాలు ఖమ్మంలో సాగవని, ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

రాజ్యాంగ సంస్థలే ఆయుధాలుగా రాజకీయాలు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో బీజేపీని ఓడించాలి : సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి



దేశంలో రాజ్యాంగ సంస్థలనే ఆయుధాలుగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారని, రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర జరుగుతోందని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు అన్నారు. భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ చైతన్యవంతమైన ప్రాంతమని, ఎర్రజెండా నాయకత్వంలో దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిన గడ్డ అని అన్నారు. అదే స్ఫూర్తితో బీజేపీని గద్దెదించే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేట్‌లోకి వదలడంతో సామాన్యుడి బతుకు భారమైందన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకొచ్చాక దళితులు, మహిళలు, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. కార్మిక వర్గంపై బీజేపీ యుద్ధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల పాలనలో లక్ష మందికిపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, స్వామినాథన్ సిఫారసులు అమలుపై అడుగు కూడా ముందుకు వేయలేదని అన్నారు. తెలంగాణలో నల్లమలపై కేంద్రం కన్ను పడిందని చెప్పారు. అటవీ హక్కుల ప్రకారం గిరిజనులకు హక్కుపత్రాలు ఇవ్వలేదన్నారు. మణిపూర్‌లో గిరిజన మహిళలపై దారుణ ఘటనలు జరిగినా ప్రధాని మోడీ స్పందించలేదని విమర్శించారు. దేశంలో అత్యంత అవినీతి పార్టీగా బీజేపీ మారిందన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వాదులు, మేధావులు అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే మోడీ ప్రభుత్వం దేశద్రోహులుగా చూపుతూ వారిని జైళ్లలో పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే బడ్జెట్ కేటాయింపులపై కూడా చర్చ లేదని, అలాంటి బీజేపీ నాయకులను గెలిపించడం అంటే ప్రజాస్వామ్యాన్ని చేతులారా నియంతలకు అప్పజెప్పడమేనని అన్నారు. మతోన్మాద బీజేపీని ఓడించి ప్రజా గొంతుక.. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం పోచంపల్లి మండలానికి చెందిన సీపీఐ నాయకులు సీపీఐ(ఎం) ప్రజాసంఘాల్లో చేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, వెంకటేష్, కూరపాటి రమేష్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, నాయకులు పగిళ్ల లింగారెడ్డి, కోడే బాలనర్సింహ, కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, ఎస్‌డబ్ల్యూఎఫ్, సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు కుంభం జనార్దన్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.



పచ్చి మాంసం తినే పులి

స్తోత్రాలు వల్లించినట్టుంది

- అబద్ధానికి, అవినీతికి అంగిలాగేస్తే సంజయ్.. కుర్తా వేస్తే మోడీ
- అవినీతి పరులంతా బీజేపీలో చేరగానే పునీతులవుతారు.. : రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

"ప్రధాని మోడీ వేములవాడ రాజన్న సాక్షిగా.. పచ్చిమాంసం తినే పులి స్తోత్రాలు వల్లించినట్టు గా కాంగ్రెస్‌పై అబద్ధాల ప్రచారం చేసి జారుకున్నారే తప్ప.. ఇక్కడి ప్రజల కోసం ఒక్క హామీ ఇవ్వలేదు.. కనీసం అభివృద్ధి సోయి లేని బీజేపీ అభ్యర్థి కూడా మోడీ భజనతోనే సరిపెట్టుకున్నారు. రక్షణ రంగంలో ఆయుధాలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని మాట్లాడిన మోడీ అబద్ధాలకు హద్దు లేదా? అబద్ధానికి, అవినీతికి అంగిలాగేస్తే బండి సంజయ్, కుర్తా పైజామా ఇస్తే నరేంద్ర మోడీ" అంటూ రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. వేములవాడలో బుధవారం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం మోడీపైనా, బండి సంజయ్‌పైనా విమర్శలు గుప్పించారు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేశామన్న మోడీ అక్కడ శాంతి నెలకొందా? అనేది చెప్పాలని, నిజంగా అక్కడ శాంతి నెలకొంటే బీజేపీ ఎందుకు ఎన్నికల్లో పోటీ చేయలేదని ప్రశ్నించారు. కాశ్మీర్‌లో మూడు లోక్‌సభ సీట్లు ఉంటే.. ఒక్క సీటులోనూ అభ్యర్థిని పోటీలో పెట్టకుండా పారిపోయింది వాస్తవం కాదా? అని నిలదీశారు. రాజకీయాల కోసం రక్షణ బలగాలను వాడుకున్న ద్రోహ చరిత్ర మీదంటూ విమర్శించారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన విద్యుత్ కెపాసిటీ కేవలం 1300 మెగావాట్లని, దాన్ని 4 లక్షల మెగావాట్లకు పెంచింది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, కరెంటు, హరిత విప్లవం, రైతులకు బ్యాంకు లోన్లు, సబ్సిడీ, కనీస మద్దతు ధర వంటి ఏర్పాట్లు చేసి 40 కోట్ల ఎకరాలు సాగయ్యే స్థితికి దేశాన్ని తెచ్చామని తెలిపారు. తిండి గింజల దిగుమతి నుంచి అన్నపూర్ణ దేశంగా మార్చామని చెప్పారు. కానీ, అవినీతికి మారు పేరుగా ఉన్న బీజేపీ ఈడీ, సీబీఐ విచారణ జరుగుతున్న నేతలు తమ పార్టీలో చేరగానే పునీతులను చేస్తున్నారని విమర్శించారు. ఆదర్శ స్కాం ఆద్యుడు అశోక్ చవాన్‌కు రాజ్యసభ సీటు, కోల్ స్కాం కింగ్ పిన్ మధు కోడాకు, రూ.70 వేల కోట్ల ఇరిగేషన్ స్కాంలో ఉన్న అజిత్ పవార్ సతీమణికి, ఢిల్లీ లిక్కర్ కేసు అప్రూవర్ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి లోక్‌సభ సీటు ఇచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఆంధ్రా మాల్యాలుగా పేరున్న సీఎం రమేష్‌కు ఎంపీ టికెట్, సుజనా చౌదరికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని, ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోని అవినీతిపరులంతా బీజేపీలో చేరగానే కేసులు ఎత్తివేసిన చరిత్ర ప్రధాని మోడీదని అన్నారు. కరీంనగర్‌కు ఒక్క జాతీయ ప్రాజెక్టు, కంపెనీ ఇవ్వకున్నా.. తనకు టికెట్ వస్తే చాలన్నట్టు ఎప్పుడూ మోడీ జపం చేయడం తప్ప సంజయ్ ఏం చేశారని ప్రశ్నించారు. పరస్పర డబ్బా తప్ప.. ఆత్మస్తుతి, పరనిందలతో పూట గడుపుకుంటున్న మోడీకి, ఇక్కడ సంజయ్‌కి ఓటమి తప్పదని హెచ్చరించారు.

12 ఎంపీ స్థానాలిస్తే మళ్లీ కేసీఆర్‌దే హవా..

- ఆరు నెలల్లో రాష్ట్రంలో పెను మార్పులు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-కల్వకుర్తి/అచ్చంపేట



పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్రంలో 12 ఎంపీ స్థానాలలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే మళ్లీ కేసీఆర్‌దే హవా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా బుధవారం కల్వకుర్తి, అచ్చంపేటలో నిర్వహించిన రోడ్ షోల్లో కేటీఆర్ ప్రసంగించారు. ఆరు నెలల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించ బోతున్నాయని చెప్పారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ బడేభాయి, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చోటాభాయి మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కాలేదన్నారు. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం ఇవ్వకున్నా హామీలన్నీ అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. పచ్చి అబద్ధాలు చెబుతున్న కాంగ్రెస్‌ను ఎన్నికల్లో ఓడించాలని కోరారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ఇప్పటికీ దిక్కులేదని అన్నారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్టుగా రేవంత్ రెడ్డి తారీకు మారుస్తారని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతుబంధు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నడపడం అంటే పాను డబ్బా నడపడం కాదని ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి పోతాడని ఆరోపించారు.

ప్రవీణ్ కుమార్‌ను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి గౌరవం పెరుగుతుందని, అభివృద్ధిలో ముందుంటుందని అన్నారు. గురుకులాల కార్యదర్శిగా లక్షలాదిమంది విద్యార్థులకు సేవ చేసిన వ్యక్తి ప్రవీణ్ కుమార్ అని, అచ్చంపేట ప్రాంతంలో చదువుకున్న వ్యక్తికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకుండా తెలంగాణ సాధించిన కేసీఆర్ పక్కన నిలబడి మీ ముందుకు వచ్చాడన్నారు. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోతే మరిన్ని ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. మోడీ పాలనలో దేశంలో 2 కోట్ల ఉద్యోగాలు రాలేదని, బీజేపీకి మత విద్వేషం తప్ప, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మతం పేరుతో విషం చిమ్ముతున్న బీజేపీకి ఓటు వేయొద్దని సూచించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పార్టీకి వెన్నుపోటు పొడిచి బీజేపీలో చేరారని, బీఆర్ఎస్ ఆయనకు ఏం తక్కువ చేసిందని పార్టీ వీడారో అచ్చంపేట ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దవుతుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రిజర్వేషన్లు కోల్పోతారని చెప్పారు. రిజర్వేషన్లు రద్దు చేస్తానన్న మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజు, మున్సిపల్ చైర్మెన్ నరసింహ గౌడ్, నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిది బాధ్యతారహిత ఆరోపణ

- శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు
- రాష్ట్రానికి నేడు అమిత్‌షా, రేపు మోడీ రాక : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి రిజర్వేషన్లపై బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ఇది శాంతిభద్రతలకు సంబంధించిన అంశమన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు గురువారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, శుక్రవారం ప్రధాని మోడీ, 11న రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాష్ట్రానికి రాబోతున్నారని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్లపై బీజేపీని టార్గెట్ చేసి ఇరకాటంలో పెట్టే కుట్రను కాంగ్రెస్ చేసిందన్నారు. ఆ పార్టీ ఫెయిల్యూర్‌ను తమ మీద మోపాలని చూసిందని విమర్శించారు. రిజర్వేషన్ల సమస్యను ప్రజలెవ్వరూ సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు. బీజేపీ అభ్యర్థులకు పెరుగుతున్న ఆదరణను చూసి సీఎం రేవంత్‌రెడ్డిలో కలవరం మొదలైందని చెప్పారు. ముగ్గురు జర్నలిస్టులను జైలు లో వేస్తే సర్దుకుంటుందని సీఎం అహంకారంతో మాట్లాడటాన్ని తప్పుబట్టారు. ఆయన ఒక రీసెర్చ్ టీమ్‌ను పెట్టుకున్నారనీ, ఆ టీమ్ అందించే కొత్తకొత్త తిట్లను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ అనే నిజాం పోయి కొత్త నిజాంగా తానొచ్చినట్టు రేవంత్‌రెడ్డి ఫీలవుతున్నారని దెప్పిపొడిచారు.

అబద్ధాలను ప్రచారం చేయడంలో కేసీఆర్ కుటుంబంతో రేవంత్‌రెడ్డి పోటీపడుతున్నారని విమర్శించారు. ఈ విషయంలో వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చన్నారు. రైతు భరోసాపై తాము ఈసీకి ఫిర్యాదు చేయలేదనీ, ఈ విషయంలో తమపై బురద జల్లేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని చెప్పారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలియదా? ముందే రైతు భరోసా నిధులను ఎందుకు విడుదల చేయలేదు? అని ప్రశ్నించారు. దక్షిణ భారతీయులు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారని కాంగ్రెస్ నేత శ్యామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారంటూ బీఆర్ఎస్ నేతలు అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చించేందుకు తాను సిద్ధమని ప్రకటించారు.భువనగిరి అభివృద్ధి కోసం వంద కోట్ల రూపాయలతో డీపీఆర్ సిద్ధమైందనీ, దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. అనంతగిరి కొండల అభివృద్ధికి కేంద్రం రూ.100 కోట్లకు అనుమతి ఇచ్చిందని గుర్తుచేశారు. కోమటిరెడ్డి టూరిజం మంత్రి కాదు కాబట్టి ఆయనకు ఈ విషయం తెలియదన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా జి.ప్రేమేందర్‌రెడ్డి

ప్రకాశ్‌రెడ్డి, కాసంకు నిరాశే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ స్థానం నుంచి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి పోటీచేయనున్నారు. ఈ మేరకు బుధవారం ఆ పార్టీ జాతీయ నాయకత్వం ప్రకటించింది. ఆయన గురువారం ఆయన నల్లగొండలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్లకు దాఖలుకు గురువారమే చివరి రోజు. వాస్తవానికి ఈ స్థానం నుంచి టికెట్ కోసం బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు తుదివరకు ప్రయత్నించినప్పటికీ నిరాశే మిగిలింది. వీరిద్దరూ కిషన్‌రెడ్డికి అత్యంత సన్నిహితులనే ముద్ర ఉంది. వారిద్దరి కంటే ఆర్థిక వనరులు ప్రేమేందర్‌రెడ్డి వద్ద ఎక్కువగా ఉండటం వల్లనే జాతీయ నాయకత్వం ఆయన వైపు మొగ్గు చూపినట్టు ప్రచారం జరుగుతున్నది.